స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

నంపుటి: 14 సంచిక: 229 :: హైదరాబాద్, శుక్రవారము 1-9-1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101507

పాకిస్తాన్‌తో ఆఫ్గన్ దౌత్య సంబంధాలు

కరాచి, ఆగస్టు 31

పాకిస్తాన్‌లోని ఆఫ్గన్ కన్సులేట్లు, వ్యాపార ఏజన్సీలను మూసివేయాల్సిందని పాకిస్తాన్ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను వారం రోజులలో పునరాలోచించు కోకపోయేట్లయితే పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాల్ని తాను తెగతెంపులు చేసుకోవలసి వస్తుందని ఆఫ్గనిస్థాన్ ప్రభుత్వము హెచ్చరించింది.

నిన్న ఇందుకు సంబంధించిన ఒక పత్రాన్ని ఆఫ్‌గన్ ప్రభుత్వం కాయార్‌లోని పాక్ దౌత్య కార్యాలయానికి అందజేసింది.

నూరుమైళ్ళ వేగంతో పోతూ కూడా నిద్రపోవడమా ?

న్యూయార్కు, ఆగస్టు 31 : (నేషన్) అమెరికాలోని కాన్సు డ్రైవర్లు నూరు మైళ్ళ వేగంతో (గంటకు) పోతున్నప్పుడు కూడా హాయిగ నిద్రిస్తూ వెళ్ళగలరు వారు సురక్షితంగా గమ్యస్థానం చేరుకోగలరు. ఇది బహుశానిజం కానున్న విషయం అమేరికాలోని యంత్రకారులు, వాస్తు శిల్పవిజ్ఞానులు యీ విషయంపై పరిశోధన చేస్తున్నారు. విద్యుచ్ఛక్తితో రాచబాటల్ని నిర్మించే పథకం తయారుచేస్తున్నారు. ఇవి కార్లను అతివేగంగా సురక్షితంగా నడపగలవి.

మూడవ ప్రణాళికకు పార్లమెంటు ఆమోదముద్ర

లోకసభలో అవిశ్వాసతీర్మాన ప్రతిపాదనకు అనుమతి

50 మంది బలపరచవలసి ఉండగా కేవలం 5 గురు మాత్రమే సిద్ధమైనస్థితి: నిరసనగా సోషలిస్టుల వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 31

నెహ్రూ ప్రభుత్వంమీద అవిశ్వాసతీర్మానం తేదలచిన సోషలిస్టు సభ్యుడు శ్రీ బ్రిజ్‌రాజ్‌సింగ్‌కు నేడులోకసభ అనుమతి లభించలేదు. లోకసభలో ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం ప్రతిపాదించడానికి ఎవరయినా అనుకోడంకూడా ఇదేప్రథమ పర్యాయం.

బ్రిజ్‌రాజ్‌సింగ్ ప్రతిపాదించదలచిన అవిశ్వాసతీర్మానాన్ని బలపరచడానికి ఐదుగురే సిద్ధమయ్యారు, వారంతా కూడా సోషలిస్టులే. కేవలం ఐదుగురు మాత్రమే బలపరుస్తున్న ఈ అవిశ్వాస తీర్మానానికి అనుమతి ఇవ్వబడదని స్పీకర్ శ్రీ అనంతశయనమయ్యంగార్ ప్రకటించారు. లోకసభ నిబంధనల ప్రకారం అవిశ్వాసతీర్మానం ప్రతిపాదనకు సమ్మతిలభించాలంటే కనీసం 50 మందైనా తీర్మానాన్ని బలపరిచే వారుండాలి.

లోకసభ అనుమతి ప్రకటింపబడక పూర్వం తీర్మాన ప్రతిపాదకుడు శ్రీ బ్రిజ్‌రాజ్‌సింగ్ తదితర సోషలిస్టులు కలసి కనీసం తీర్మాన ప్రతిపాదనకారులైనా చదవవలసివ్వాలని కోరారు. అలా చదివినప్పుడు ఆకారణాలను తెలుసుకొన్నపిమ్మట సభ్యులు తీర్మానాన్ని బలపరచేదీలేనిదీ నిర్ణయించుకుంటారని వారాశించారు. కాంగ్రెస్ బెంచీలనుండి యీ ఉద్దేశాన్ని ప్రతిఘటిస్తూ ఆటంకాలు తెలుపబడ్డాయి.

ఈ పరిస్థితిలో స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా, ప్రొ॥ హిరేన్ ముఖర్జీ (కమ్యూ) లు తీర్మాన ప్రతిపాదన కారణాలను చదువవివ్వాలన్న అభిప్రాయం ప్రకటించారు. ప్రస్తుతానికు అందుకుకూడా అనుమతించాల్సిన అవసరం లేదని స్పీకర్ రూలింగ్ ఇచ్చిన తరువాత ప్రొ॥ ముఖర్జీ తన అభిప్రాయాన్ని కూడా వెల్లడించడం జరిగింది.

స్పీకర్ రూలింగ్ అనంతరం నిరసన సూచకంగా సోషలిస్టు సభ్యులు వాకౌట్ జరిపారు.

స్పీకర్ తన రూలింగ్ సందర్భంగా అవిశ్వాస తీర్మానికి, అభినందన తీర్మానానికి గల తేడాను తెలియజేశారు. అభినందన తీర్మానానికైతే కారణాలు తెలుపకపోగానీ అవిశ్వాస తీర్మానానికి కారణాలు తెలుపనక్కరలేదన్నారు. మెజార్టీ సభ్యులు ప్రభుత్వాన్ని వద్దనుకుంటే ప్రభుత్వం వైదొలగాల్సి ఉంటుంది. 50 మంది బలపరచడానికి సిద్ధంగా ఉంటే తాను అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు సమ్మతిస్తానని స్పీకర్ అన్నారు.

కాని సోషలిస్టులు ఐదుగురు తప్ప అవిశ్వాసతీర్మానాన్ని బలపరచడానికి మరెవ్వరూ సిద్ధపడకపోవడంతో అవిశ్వాసతీర్మానానికి లోకసభ సమ్మతించలేదు.

మహారుద్రాభిషేకలతబిల్వార్చన మహోత్సవము

ఖైరతాబాద్, ఆగస్టు 31

ఇక్కడ స్థానిక భక్తబృందంచే పైమహోత్సవము మరియు పార్థివ లింగ పూజయు సెప్టెంబరు 24 ప్లవ సంవత్సర భాద్రపద పూర్ణిమవరకుజరుపబడును. శ్రీ గురుమూర్తి పండిత నిర్మలశంకర శాస్త్రి ఆరాధ్యులవారు పతత్కార్య నిర్వాహకులు. స్థానికభక్తులందరు తమ తమశక్తికొలదినహాయపడుచున్నారు. ఈ కార్యక్రమము ఎట్టి కలవరములు లేక నిర్విఘ్నముగా జరుపబడుచుండ తలపెట్టి శ్రీ ఆరాధ్యులవారు ఏర్పాట్లు చేయిస్తున్నారు.

ఎగుమతుల హెచ్చింపు, ధరల పెరుగుదల నిరోధం సాధ్యం

రాజ్యసభలో చర్చకు సమాధానమిస్తూ ప్రణాళికమంత్రి శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 31

మూడవ పంచవర్షప్రణాళికకు పార్లమెంటు నేడు తన ఆమోదముద్రనువేసింది.

మూడవ ప్రణాళిక లక్ష్యాలు అందలి పథకాలకు ఇవ్వవలసిన ప్రాధాన్యక్రమం సాధించవలసిన ఉత్పత్తి మొదలగు ప్రణాళికాంశాలకు నేడు రాజ్యసభ తన ఆమోదాన్ని తెలిపింది.

లోకసభ మూడవ ప్రణాళికను గత వారం ఆమోదించింది.

నాల్గు రోజులు రాజ్యసభ మూడవ ప్రణాళికపై చర్చ జరిపింది. తొలుత రాజ్యసభ కమ్యూనిస్టు సభ్యుడు భూపేశ్ గుప్త ప్రతిపాదించిన ఏబది ఐదు సవరణలు కాంగ్రెస్ సభ్యులు ప్రతిపాదించిన మరికొన్ని సవరణలను నిరాకరించింది.

ప్రణాళికపైజరిగినచర్చకు ప్లానింగ్ మంత్రి గుల్జారీలాల్ నందా 110 నిముషాలు సమాధానమిస్తూ ఈ ప్రణాళికకు అవసరమైన ఆర్థిక వనరుల సమకూర్చడంలో ప్రభుత్వానికి గల శక్తి పట్ల తమ విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. ఎగుమతుల పెంచడానికి ధరల అదుపులో పెట్టడానికి ప్రభుత్వం చర్యల తీసుకోగలదని ప్రకటించారు. మూడవ ప్రణాళిక అంతానికి నిరుద్యోగ సమస్య మిగిలి ఉండదనిసూచించారు.

ప్రభుత్వం ఎగుమతి చేయగల సరకుల పరిమాణాన్ని నిర్ణయిస్తూ శాసనం చేయగలదని అదేవిధంగా అంతరంగిక విక్రయానికై పరిమితిని నిర్ణయించగలదని ఎగుమతుల ప్రోత్సహించడానికి ఇప్పటి సౌకర్యాల కొనసాగించడమే కాక పన్ను మినహాయింపులు గూడా ఉండగలవని శ్రీ నందా సూచించారు. భారతీయ సరుకులకై విదేశాలలో మార్కెట్లు వెదుకబడగలవని తెలిపారు.

1961 - 62 లో అంతకు ప్రకటము సంవత్సరముకన్నా మన ఎగుమతులు గమనార్హంగా పెరిగాయని నందా అన్నారు ఎగుమతుల రంగానికి చెందిన వివిధసరుకుల ఉత్పత్తులుగూడా పెరిగాయని తెలిపారు.

ఇండియన్ పీనల్ కోడ్ సవరణ బిల్లు

మత తదితర విచ్ఛిన్నకర శక్తుల అణచడానికి ప్రభుత్వానికి విస్తృత అధికారాల ఇవ్వడానికై ఇండియన్ పీనల్ కోడ్ సవరణకు ప్రతిపాదింపబడిన బిల్లును నేడు లోకసభ ఆమోదించింది. ఈ బిల్లును ప్రజాభిప్రాయ నిమిత్తం సర్క్యులేట్ చేయాలన్న జనసంఘ ప్రతిపాదన ఓటమిచెందింది. దీనికిఅనుకూలముగా 82ప్రతికూలంగా 116 ఓట్లు వచ్చాయి. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ కేంద్ర హోం మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి ఈ తరుణంలో మతసంస్థల నిషేధాన్ని ప్రభుత్వం తలపెట్టక పాని విచ్ఛిన్నకర కార్యకలాపాల అదుపులోకి తేవడానికి పీనల్ కోడ్ సవరణకు పూనుకున్నదని వివరించారు, ముందు అవసరమైన మతపాఠిక సంస్థలు నిషేధింపబడగలవన్నారు వీరు.

పన్నుల్లేని 'స్వర్గసీమ'

న్యూయార్క్, ఆగస్టు 31

టెన్నెస్సీ రాష్ట్రములోని స్నీడ్విల్ ఆనంద దాయకమైన ఒక చిన్న గ్రామం. ఇందులోని 780 మంది ప్రజలు నగర పరిపాలకుల కెలాంటి పన్నులు చెల్లింపరు, చెల్లించే ఉద్దేశంకూడ లేదు. పురపాలక సంఘాధ్యక్షుడు చెప్పినట్లు ఆ నగరంలోని ఉద్యోగుల జీతాల పట్టీలోచెత్త యెత్తి పారేసే ఒక్కడి పేరు మాత్రం ఉంది. రాష్ట్రాగాసాలిన్ పన్నులద్వారావచ్చేడబ్బులోంచి అతనికి జీతం యిస్తారు. (నేషన్)

ఆయుర్వేదపు మందుల తయ్యారీకి బ్రిటన్ సంస్థ సంసిద్ధత

పాటియాలా, ఆగస్టు 31

ఒక బ్రిటిష్ మందుల కంపెనీ ఆధునిక ప్రామాణిక సంప్రదాయాల ననుసరించి ఆయుర్వేదపు మందులను తయారు చేసేందుకు, భారతదేశంలోని ఓషధులపై పరిశోధన చేసేందుకు సిద్ధంగా ఉన్నదని పంజాబ్ ప్రభుత్వ త్వదేశ వైద్య నిర్మాణక సంఘంవారు చెప్పిన వార్తల ద్వారా తెలిసింది. (నేషన్)

పోలిబేకు స్వల్ప గుండెపోటు

ఎలిజబత్ విల్లి, ఆగస్టు 31

నేడు స్వల్ప గుండెపోటు వచ్చి కటాంగా అధ్యక్షులు మోంబే పడిపోయాడు కొద్దిసేపటికి స్పృహవచ్చింది. కాంగో కేంద్ర ప్రభుత్వ నిర్బంధంలో రెండునెలలుఉండివిడుదలై వచ్చినప్పటి నుండి మోంబే ఆరోగ్యం దెబ్బతిన్నది.

రాష్ట్రపతి పర్యటన

ఎలిజబత్ విల్లి, ఆగస్టు 31

కటాంగాలోని పెద్దజైళ్లో తిరుగుబాటు వెలసిన వందలాది ఖైదీలు పరారైనారు. ఎలిజబత్ విల్లి శివార్లలో గల కసాపా జైళ్లో నేటిఉదయమే ఈ తిరుగుబాటు జరిగింది పారిపోయిన ఖైదీల పట్టుకోవడానికి పోలీసులు నాలుగు చెరగులా గాలిస్తున్నారు

జీప్ ప్రమాదంలో నల్గురి మృతి

సిమ్లా, ఆగస్టు 31

ఇక్కడికి 22 మైళ్ళ దూరములో హిందుస్థాన్ - టిబెట్ రోడ్డుపై గత రాత్రి జరిగిన జీపు ప్రమాదములో మాజీ బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌తో సహా నల్గురు చనిపోయారు. మరో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

ఎన్నికల ప్రచారార్థం 3 వేల కాంగ్రెస్ కార్యకర్తలు

అక్టోబర్ 9 నుండి శిక్షణ గరపబడ నున్నట్లు శ్రీ పి. రంగారెడ్డివెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 31

30) నియోజక వర్గాల్లో ప్రతినియోజక వర్గంలో యిరువురు స్త్రీలతో సహా 10 మంది కార్యకర్తల ప్రకారం మొత్తం 8000 మంది కార్యకర్తలు నియోగింపబడతారని ఏ. పి. సి. సి. ప్రచార శాఖను నిర్వహిస్తున్న ప్రణాళికా, సమాచార మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు విలేఖరులకు తెలిపారు.

పై కార్యకర్తల శిక్షణార్థం ఆంధ్రప్రదేశ్ మూడు విభాగాలుగా చేయబడుతుంది. మొదటి విభాగంలో అనంతపూర్, కర్నూల్, కడప, చిత్తూరు, నెల్లూరు వుంటాయి. వీటి నిమిత్తం శిక్షణాశిబిరం అక్టోబరు 9 నుండి 15 వరకు నిర్వహింపబడుతుంది. గుంటూరు, కృష్ణా, తూర్పు, గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు అక్టోబరు 18 నుండి 24 వరకు శిబిరం నిర్వహింపబడును. మూడవ విభాగ జిల్లాలగు తెలంగాణ జిల్లాలన్నిటికీ అక్టోబరు 25 నుండి 31 వరకు శిబిరం నిర్వహింపబడుతుందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

సైనికశాలలో శిక్షణ పొందిన 10 మంది నిర్వాహకులను ఏ.ఐ.సి.సి. ఏ.పి.సి.సి కి లభింపజేసిందని. శిబిరాలలో వీరు కాంగ్రెసు ధ్యేయాలను గూర్చి, రాష్ట్రప్రభుత్వాలు సాధించిన ప్రగతి తదితర అంశాలపై ఉపన్యసిస్తారని, శిబిరాల్లో శిక్షణ పొందేందుకై అభ్యర్థుల నెన్ను కోవల్సిందిగా సబార్డినేట్ కాంగ్రెసు బాడీలు కోరబడినాయని, సెప్టెంబరు 20 లోగా అభ్యర్థుల జాబితాలు ఏ.పి.సి.సి. కార్యాలయానికి చేరుతాయని. సెప్టెంబర్ 7 న డి.సి.సి. అధ్యక్షులు సమావేశమైనపుడు శిక్షణ శిబిరాలనుగూర్చి యింకా పరిశీలిస్తారని. శిబిరాలలో శిక్షణ పొందినవారు నవంబర్ 15 నుండి ఎన్నికల ప్రచారాని కుద్యమిస్తారని మంత్రి చెప్పారు.

మూడో కూటమి నిర్మాణం

బొంబాయి, ఆగస్టు 31

ప్రస్తుతం ఉన్న రెండు కూటముల కన్న బలవత్తర శక్తిగా రూపొందితే తప్ప మూడో కూటమి శాంతిని సంస్థాపించలేదు అని భారత రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ గత రాత్రి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఇప్పుడున్న రెండు కూటములకన్న అధికశక్తి మంతమైన కూటమిగా మూడోకూటమి తయారుకాజాలదు కనుకనే ఇండియా మూడోకూటమిని అంగీకరించడంలేదని కూడా ఆయన ప్రస్తావించారు. శాంతిస్థాపనకుబ్లాకులు కట్టడం పనికిరాదనే ఇండియా సమ్ముతున్నందున కూడా మూడో కూటమి నిర్మాణాన్ని ఇండియా కోరడంలేదని శ్రీ మీనన్ తెలిపారు. రెండు కూటములు శాంతిని సాధించలేకపోతే మూడో కూటమి సాధించగలదాఅని ఆయన ప్రశ్నించారు.

శ్రీ మీనన్ గత రాత్రి నెహ్రూతోపాటు బెల్‌గ్రేడ్‌కు బయలుదేరి వెళ్ళారు.

మెహందీలో పికెటింగ్

హైదరాబాద్, ఆగస్టు 31

మహబూబ్‌కి మెహందీలో అన్ని వర్గాలకమిటిపికెటింగ్‌ను ప్రారంభించి నేటికి 16 రోజులయినది. ఈపికెటింగ్ మరో పక్షంరోజులపాటు కొనసాగగలదు.

రామేశ్వరానంద దీక్షా విరమణ

పంజాబ్ సమస్యల్ని పరస్పరంచర్చించుకుందామనీ దీక్ష విడువాల్సిందనీ తారాసింగ్‌కు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 31

పంజాబీ సూబా డిమాండుతో ప్రాయోపవేశం ప్రారంభించిన మాస్టర్ తారాసింగ్‌కు ప్రతికూలముగా ప్రాయోపవేశ దీక్ష పూనిన హిందీ రక్షా సమితి అధ్యక్షుడు స్వామి రామేశ్వరానంద నేటి ఉదయం 8 గంటలకు తమ దీక్ష విరమించారు.

ఆయన తేనె కలిపిన పండ్లరసాన్ని స్వీకరించారు. హవనం జరుగుతుండగా వేద మంత్ర పఠనం మధ్య స్వామిజీ దీక్షావిరమణ జరిగింది.

స్వామిజీ ఆగస్టు 16న దీక్ష ప్రారంభించి ఉన్నారు.

నేటి దీక్షా విరమణ సందర్భముగా పాత ఢిల్లీలోని ఆర్యసమాజ మందిరం క్రిక్కిరిసిపోయింది. పంజాబీ హిందీ రక్షా సమితి కార్యదర్శి శ్రీ వీరేంద్ర ఆకాలీ డిమాండుపై ప్రభుత్వం ప్రకటించిన స్థిరనిర్ణయం దృష్ట్యా దీక్ష విరమించాల్సిందిగా స్వామిజీకి శ్రీ నెహ్రూ కావించిన విజ్ఞప్తిని తెలిపి నెహ్రూ స్వయంగా హిందీలో వ్రాసి పంపిన లేఖను చదివారు.

నిన్న సమితి కార్యవర్గం కూడా సమావేశమై దీక్షా విరమణ జరుపవలసిందిగా స్వామిజీని కోరింది. దీక్షా విరమణ జరిగిన వెంటనే పలువురు స్వామిజీని పుష్పమాలాలంకృతుల్ని చేశారు. ప్రొ॥ దివాన్‌చంద్, ప్రతాప సింగ్ దౌలతానా మున్నగు ఏడుగురు ఎం.పిలు కూడా హాజరయ్యారు.

నేడు స్వామి రామేశ్వరానంద దీక్షా విరమణానంతరం ఒక ప్రకటన చేస్తూ మాస్టర్ తారాసింగ్‌కు విజ్ఞప్తి చేశారు. ఆయన కూడా దీక్ష విరమించాలని కోరారు. ఏదో ప్రతిష్ఠకుపోయి ప్రాయోపవేశం కొనసాగించరాదన్నారు. అనేకశాలాలపాటు హిందూ సిక్కుసమైక్యతకై పాటుపడేందుకు తారాసింగ్ ప్రాణాల్ని కాపాడాలిందిగా స్వామిజీ భగవత్ప్రార్థన చేశారు.

ఇచ్చి పుచ్చుకొనే గౌరవ ప్రతిపత్తిపదికపై పంజాబు సమస్యల్ని చర్చలద్వారా మనం ఇరువురం పరిష్కరించుకోడానికి పూనుకుందామని కూడా స్వామిజీ నేటి ప్రకటనలో తారాసింగ్‌కు సూచించారు. పంజాబు విభజనకు పూనుకోకుండా స్థిరనిర్ణయం ప్రకటించిన ప్రధాని నెహ్రూను కూడా ఆయన అభినందించారు. తన ప్రాయోపవేశం ద్వారా దేశాన్ని భయపెట్టాలని తారాసింగ్ తలపెట్టినప్పుడు దేశసమైక్యత కోసం తన ప్రాణార్పణకు కూడా తాను వెనుకాడ దలచలేదన్నారు. సిక్కుల మన్నన నొచ్చుకొనే పనులేమీ చేయవద్దని కూడా స్వామిజీ హిందువులకు విజ్ఞప్తి చేశారు.

పంజాబుకు బయలు దేరేవరకూ కొన్నాళ్ళు స్వామిజీ ఇంకా ఢిల్లీలోని ఆర్యసమాజ మందిరములోనే బస చేస్తారు.

పంచాయత్ రాజ్ పరిశీలక బృందం

హుజూర్‌నగర్ సమితి సందర్శన

నల్గొండ, ఆగస్టు 31

శ్రీ ఆర్.బి. పాటిల్ నాయకత్వాన ఆంధ్రప్రదేశ్‌ను పర్యటిస్తున్న పంచాయత్‌రాజ్ పరిశీలక బృందం నాగార్జునసాగర్ డాం నిర్మాణాన్ని యీ మధ్య పరిశీలించింది. ఆతర్వాత విజయపురి పురాతత్వవస్తు అవశేషాలనుకూడ తిలకించారు. ఆగస్టు 28న హుజూర్‌నగర్ పంచాయత్ సమితి సమావేశంలో యీ బృంద సభ్యులు పాల్గొన్నారు. ఈసమావేశంలో శ్రీ పాటిల్ ఉపన్యసిస్తూ పాత పరిపాలనా పద్ధతి ప్రజోపయోగంగా యుండనందున పంచాయత్‌రాజ్ ప్రవేశపెట్టబడిందని, పంచాయత్‌రాజ్‌వల్ల ప్రజలకు మేలుకలుగు చున్నదో లేదో పరిశీలించుటకు తామీ పర్యటన జరుపుచున్నామని, పంచాయత్‌రాజ్ పథకం క్రింద సమితులు అభివృద్ధి ప్రణాళికలను తయారుచేస్తే నిబ్బంది అమలు పరుస్తుందని చెప్పారు. పంచాయత్‌రాజ్ విజయవంతంగా నిర్వహింపబడుటకు ప్రజాసహకారము, ఆసక్తి ముఖ్యమని ఆయన తెలిపారు.

ఈ సందర్భమున సమితి అధ్యక్షులు శ్రీ ఆర్.ఎమ్.వి. అప్పారావుమాట్లాడుచు అధికారులు, అనధికారులు చూపుతున్న సహకారానికి ధన్యవాదాలర్పించారు.

పరిశీలక బృందం అందు స్త్రీ సభ్యులేగల మట్టంపల్లిపంచాయత్‌సదర్శించి. దానిపనులను గూర్చి తెలుసుకున్నారు. మిర్యాలగూడ సమితినికూడ యీ పరిశీలక బృందం దర్శించింది.

నగరంలోని పోస్టల్ ఉద్యోగులకు గృహవసతి

తృతీయప్రణాళికా కాలంలో 19.14 లక్షల వ్యయానికి తలంపు

హైదరాబాద్, ఆగస్టు 31

హైదరాబాద్ నగరంలోని పోస్టల్ ఉద్యోగుల గృహవసతికై తృతీయ ప్రణాళికా కాలములో రు. 19.14 లక్షలను ఆంధ్రప్రదేశ్ పోస్టల్ అధికారులు కేటాయించారని పోస్టు మాస్టర్ జనరల్ శ్రీ ఎమ్. డెలిమానేడు విలేఖరులకు తెలిపారు.

మొదటి సంవత్సరం 5 లేక 6లక్షల వ్యయంతో 188 క్వార్టర్లు నిర్మిస్తారట. పిటిలో కొన్ని 55 రూపాయలకు తక్కువ వేతనమున్నవారికి, మిగిలినవి 55 నుండి 149 వరకు వేతన మున్నవారికి వేర్వేరుగా నిర్మిస్తారట. రెడ్‌హిల్స్‌లో 1500 చదరపు గజాలు చిక్కడపల్లిలోని ప్రభుత్వ గణిపెడు ఆఫీసర్ల శాలనీ సమీపాన 2 ఎకరాలు యిందునిమిత్తం స్వాధీన పరచుకొనుట జరిగింది. నగరంలోని 3500 మంది ఉద్యోగుల్లో కనీసం 20 శాతానికి వసతి కల్పించుటకు ప్రస్తుత ముద్దేశించబడింది.

రెసిడెన్సీ టెలిగ్రాఫిక్ కార్యాలయంలో అదనపు సౌకర్యార్థం ప్రస్తుత భవనాన్ని విస్తరించు వుద్దేశముందని, నికింద్రాబాద్ టెలిగ్రాఫిక్ కార్యాలయాన్ని మహాత్మాగాంధి రోడ్డు సమీపానికి మార్చు యత్నాలు జరుగుచున్నవని, టెలిఫోన్ విభాగంపై వస్తున్న పిర్యాదులను తొలగించేందుకై వచ్చుంరోజుల్లో కొన్ని మార్పులు చేయబడనున్నవని, వరంగల్ కంటోన్మెంట్ పోస్టాఫీసుకు ఒక ప్రత్యేక డిపార్టుమెంటల్ టెలిగ్రాఫ్ కార్యాలయం అతిత్వరలో యేర్పాటు చేయబడుతుందని డైరెక్టర్ చెప్పారు.

పత్రికల సౌకర్యార్థం రాజమండ్రి. నెల్లూరులలో త్వరలో మిగతా అన్ని డి.టి.ఓ. ల లో వార్తలను శీఘ్రంగా అందుటకు అతివేగంగల టెలిప్రింటర్లు లభ్యమౌచున్నవని ఆయన అన్నారు. రాజమండ్రి, నెల్లూరులలో కూడ త్వరలో అవి యేర్పాటు చేయబడతాయట. మద్రాసులో టెలిప్రింటర్ల ఫ్యాక్టరీ స్థాపించుట వల్ల వాటి సరఫరా మెరుగు కాగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

"సికింద్రాబాద్ సి.టి.ఓ. లో ఒక ప్రెస్ బ్యూరో పని చేయుచున్నది. విలేఖరులకు ప్రత్యేక గదికూడా యుంది, విలేఖరుల అవసరాలన్నీ అచటనమకూర్చబడుచున్నవి, త్వరలో టైపు రైటర్ సౌకర్యం కల్పించబడుతుంది, హైదరాబాద్ సి.టి.ఓ లో కూడ అట్టి సౌకర్యం కల్పించబడుతుంది. ప్రెస్ అథారిటీ కార్డుల రిన్యూవల్ కూడ బాలాముందు చేయబడుచున్నది" అని ఆయన తెలిపారు.

కటాంగా జైలులో తిరుగుబాటు

ఎలిజబత్‌విల్లి, ఆగస్టు 31

కటాంగాలోని పెద్దజైళ్లో తిరుగుబాటు వెలసిన వందలాది ఖైదీలు పరారైనారు. ఎలిజబత్‌విల్లి శివార్లలో గల కసాపా జైళ్లో నేటిఉదయమే ఈ తిరుగుబాటు జరిగింది పారిపోయిన ఖైదీల పట్టుకోవడానికి పోలీసులు నాలుగు చెరగులా గాలిస్తున్నారు

పంచాయత్ రాజ్ కమీషనర్ శ్రీఅనంత రామన్

పంచాయత్ పాలనా వ్యవహారాలకై క్రొత్త శాఖ ఏర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 31

పంచాయత్‌రాజ్ తొలి కమిషనర్‌గా రెవెన్యూ బోర్డు రెండవ సభ్యుడు కె. ఎస్. అనంతరామన్‌ని యమింపబడినాడు. జాయింట్ డెవెలప్‌మెంట్ కమిషనర్ కె. బి. లాల్ జాయింట్ కమిషనర్‌గా ఉంటాడు.

పంచాయత్ పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన ఈ క్రొత్త శాఖ సెప్టెంబర్ ఒకటవ తేదీనుండి అస్తిత్వంలోనికి వస్తుంది.

ఇంతవరకు పంచాయత్ పనులను ప్లానింగ్ సెక్రటేరియట్ చూస్తూఉండేది ఇకనుండి పంచాయత్ కమిషనరే వీనిని చూస్తాడు.

అనంతరామన్ రెవెన్యూ బోర్డు రెండవ సభ్యునిగా తమ బాధ్యతలను యథా ప్రకారగా నిర్వర్తిస్తూ ఉండగలరు.

తారాసింగ్ పరిస్థితి

అమృతసర్, ఆగస్టు 31

మాస్టర్ తారాసింగ్ నిరశన దీక్ష బూని నేటికి 17 వ రోజు. అధిక బలహీనముగాఉన్నారు. మూడు గంటలు మాత్రమే నిద్రపోయారు. కుడిశ్వాస కోశంపై ఒత్తిడిఇంకా ఉన్నది.

యోగిరాజ శ్రీకృష్ణ

జయంతి ఉత్సవము: దివ్యజీవన సంఘ ఆధ్వర్యమున శ్రీ కృష్ణ జయంతి భారత గుణ వర్ధక సంస్థ ఆవరణలో నేడు సాయంత్రము 6-30 గంటలకు శ్రీ ఎం.డి. గాడ్గిల్ అధ్యక్షతలో జరుగును. పండిత భీష్మదేవు శాస్త్రి శ్రీకృష్ణుని జీవితము, బోధామృత ముపై ఉపన్యసించెదరు.

ఎన్నికల ప్రచారార్థం 3 వేల కాంగ్రెస్ కార్యకర్తలు

అక్టోబర్ 9 నుండి శిక్షణ గరపబడ నున్నట్లు శ్రీ పి. రంగారెడ్డివెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 31

30) నియోజక వర్గాల్లో ప్రతినియోజక వర్గంలో యిరువురు స్త్రీలతో సహా 10 మంది కార్యకర్తల ప్రకారం మొత్తం 8000 మంది కార్యకర్తలు నియోగింపబడతారని ఏ. పి. సి. సి. ప్రచార శాఖను నిర్వహిస్తున్న ప్రణాళికా, సమాచార మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు విలేఖరులకు తెలిపారు.

పై కార్యకర్తల శిక్షణార్థం ఆంధ్రప్రదేశ్ మూడు విభాగాలుగా చేయబడుతుంది. మొదటి విభాగంలో అనంతపూర్, కర్నూల్, కడప, చిత్తూరు, నెల్లూరు వుంటాయి. వీటి నిమిత్తం శిక్షణాశిబిరం అక్టోబరు 9 నుండి 15 వరకు నిర్వహింపబడుతుంది. గుంటూరు, కృష్ణా, తూర్పు, గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు అక్టోబరు 18 నుండి 24 వరకు శిబిరం నిర్వహింపబడును. మూడవ విభాగ జిల్లాలగు తెలంగాణ జిల్లాలన్నిటికీ అక్టోబరు 25 నుండి 31 వరకు శిబిరం నిర్వహింపబడుతుందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

సైనికశాలలో శిక్షణ పొందిన 10 మంది నిర్వాహకులను ఏ.ఐ.సి.సి. ఏ.పి.సి.సి కి లభింపజేసిందని. శిబిరాలలో వీరు కాంగ్రెసు ధ్యేయాలను గూర్చి, రాష్ట్రప్రభుత్వాలు సాధించిన ప్రగతి తదితర అంశాలపై ఉపన్యసిస్తారని, శిబిరాల్లో శిక్షణ పొందేందుకై అభ్యర్థుల నెన్ను కోవల్సిందిగా సబార్డినేట్ కాంగ్రెసు బాడీలు కోరబడినాయని, సెప్టెంబరు 20 లోగా అభ్యర్థుల జాబితాలు ఏ.పి.సి.సి. కార్యాలయానికి చేరుతాయని. సెప్టెంబర్ 7 న డి.సి.సి. అధ్యక్షులు సమావేశమైనపుడు శిక్షణ శిబిరాలనుగూర్చి యింకా పరిశీలిస్తారని. శిబిరాలలో శిక్షణ

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్

సికింద్రాబాద్ డివిజన్.

టెండరు నోటీసు

ఈ దిగువ పనులకై హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద రిజిస్టర్డు చేయబడిన కాంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	కాంట్రాక్టు వెయిటేజి	కాంట్రాక్టు కేటగిరీ	ఎమ్. సి. హెచ్. సికింద్రాబాద్ మున్సిపల్ డివిజన్ లో ప్రైజులో చేయాల్సిన పనులు	టెండర్ డాక్యుమెంటు ఖరీదు	పనిపూర్తి చేయవలసిన కాలం
1. పాతబోయిగూడా సందులో 2 1/2అంగుళాల మందం పాబాద్ రాళ్ళ పరచుట.	5,200 = 00	కె-2	130 = 00	దాదాపు 5 = 00	2½ నెలలు
2. శివాజీ నగర్ సందులో 2 1/2 అంగుళాల మందం పాబాద్ రాళ్ళ పరచుట.	3,300 = 00	కె-2	83 = 00	,,	1½ నెలలు
3. రామ్‌గోపాల్ పేటలో నాలుగు అంగుళాల వ్యాసం నీటి పైపుల వేయుట.	8,740 = 00	కె-2	219 = 00	,,	3 నెలలు

నోట్ :- 1. అడిషనల్ మున్సిపల్ కమిషనర్ పక్షాన అడిషనల్ సిటీఇంజనీర్ చే 1961 సెప్టెంబర్ 12వ తేదీ పగలు ఒంటిగంట లోగా టెండర్లు స్వీకరింపబడి అనాడే పగలు 2-00 గంటలకు విప్పబడును.

2. 6 వ కాలములో చూపబడిన ధరకు 9-9-61 నుండి 11-9-61 వరకు (ఈ రెండు రోజులు కలుపుకొని) కార్యాలయము పనిచేయు వేళలలో షెడ్యూల్డు రేట్లతో టెండరు ఫారములు విక్రయించ బడగలవు. వీని ఖరీదు ఏ పరిస్థితులలోను వాపస్ ఇవ్వబడదు. డబ్బు మున్సిపల్ ట్రెజరీలో జమకట్టాలి.

3. ఇంతకు ముందే అందజేయ బడనిచో టెండర్ వెంట ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్‌ను జతపరచాలి.

4. మద్రాస్ డిటెయిల్డ్ స్టాండర్డు స్పెసిఫికేషన్‌ను అనుసరించి పనుల పూర్తి చేయాలి.

అడిషనల్ సిటీ ఇంజనీర్,

మున్సిపల్ కార్పొర

ప్రత్తి వ్యాపారానికి గొడ్డలిపెట్టు

కైరో, ఆగస్టు 31

ఈజిప్టులోని ప్రత్తిపండించే భాగాల నుండి వచ్చిన వార్తలద్వారా, ఈజిప్టు నదీమైదానాలలోని ప్రత్తి పంటకు ఒక విధమైన ఆకుక్రిములవల్ల తెగులు వచ్చి పంటను పాడుచేస్తున్నట్లు తెలియవచ్చింది. "టాక్సాఫీన్" అనే క్రిమినిర్మూలకపదార్థాన్ని వాడి ఈతెగుబడినివారించే ప్రయత్నాలు విఫలమైనవి.

దీనివల్ల ప్రస్తుత బెర్లిన్ విషమ సమస్యవల్ల పొడుగు గింజల ప్రత్తికి యెక్కువైన గిరాకి ఫలితంగా త్వరలోనే యీ ప్రత్తిధరలు విపరీతంగా పెరగగల అవకాశాలున్నవి. ఈ బెర్లిన్ సమస్య మరింత తీవ్రరూపం దాల్చే పక్షంలో ప్రస్తుతం పొడుగు గింజల ప్రత్తిని పశ్చిమ ఐరోపాదేశాలకు యెగుమతిచేస్తున్న తూర్పు ఐరోపాదేశీయులు యీ ప్రత్తిని నిలువ చేయగల అవకాశాలున్నవి. ఇలాఐతే ప్రస్తుతం ఈజిప్టులో జాస్తిగా నిలువయైన ప్రత్తి నిలవెక్జాండ్రియాలో అమ్మకముకాక నిలువయైయున్న దానిని అమ్మచూపడానికి వీలవుతుంది.

(నెఫెన్)

నేష్నల్ ఫుట్‌బాల్ కోచ్ ఆఫ్ ఇండియా

మిస్టర్ సయ్యద్ అబ్దుల్ రహీం ఇట్లు వ్రాయుచున్నారు:

నేనొక స్పోర్ట్స్‌మన్‌ను. నాకు నేత్ర పరీక్ష విద్యలో ఏలాటి అనుభవములేదు. ఐనను నా విద్యానుభవమువల్ల భారత దేశమే కాక ప్రపంచపు అనేక దేశములలో పర్యటించుచు తటస్థించినది. ఆ దేశాలలో అనేక నేత్ర పరీక్షా క్లినిక్‌లు షోరూంలు చూచుట తటస్థించినది. ఈ సందర్శనానుభవమువల్ల ప్రపంచ ప్రఖ్యాత నేత్ర పరీక్షా షోరూంలను పోలి మన డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్‌గారి షోరూం జనతా ఆప్టిషియన్స్ అగుపడుచున్నది. డాక్టర్ లుఖ్మాన్‌గారి విషయము చెప్పవలెనన్న సూర్యుని చూపించుటకు దివిటీ పట్టినట్లుండును. నేటికిన్నాళ్లు మామూలు క్రితము నా భార్య డాక్టర్ లుఖ్మాన్ గారితో నేత్ర పరీక్ష చేయించుకొని ఒకజత కంటి జోడు తీసికొనినది. అప్పటినుండి కండ్లు సక్రమంగా పనిచేయుచున్నవి. అంతకు క్రితము విడువజాలని తలనొప్పి ఏ మాత్రము లేకుండ పోయినది. నేనును 1961 ఆగస్టు 5వ తేది డా॥ లుఖ్మాన్ గారి షోరూంకుపోయి నేత్ర పరీక్ష చేయించుకొని ఒక కంటిజోడు తీసికొని వాడుటవల్ల పూర్వముకన్న మంచిగా పనిచేయజాలుచున్నాను. గొప్ప అనుభవం, రోగిపుల యెడ పానుభూతి, సంతోష ప్రియత్వము నిరాడంబరత వీరి ప్రత్యేక గుణములు. డాక్టర్‌గారి ప్రఖ్యాతి ఇనుమడించుగాకయని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

మీరును మీ కంటి పరీక్ష చేయించుకొని మీకు అనువగు కంటి అద్దములు తీసికొనుటకుగాను దేశపు ప్రఖ్యాతనేత్ర పరీక్షా నిపుణుని సేవాభాగ్యము పొందండి.

(సంస్థ)

8 వ సంయుక్త వారం!

విజయా ప్రొడక్షన్స్:

జగదేక వీరుని కథ

(తెలుగు)

సంగీతం: పెండ్యాల

తా॥ ఎన్. టి. రామారావు, వి. సరోజాదేవి, రేలంగి, గిరిజ, కమలాకుమారి.

సాగర్ - హైద్రాబాద్.

అలంకార్ - సికింద్రాబాద్.

2-30, 6-15, 9-30 గం॥

రామా వరంగల్. మోహన్ నిజామాబాద్.

—విజయ విడుదల.

ప్లవ సం॥ శ్రావణ బ॥ సప్తమి సా. 4-28 కృత్తిక సా. 5-31 ఉ. శే. వ. 6-57 వరకు (శాలివాహన శకము: 10-6-1883) 1-9-1961 శుక్రవారము

"ఈ చక్రంబున సకల చరాచరమయమైన లోకమవశానిష్ఠాగోచరమైచరియించుట సూచికొనన్ వలయుం దత్త్వశోధన దృష్టిన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1 సెప్టెంబర్ 1961

శుక్రవారము

చార్ కమాన్ ప్రాంత వ్యవహారం

చార్ కమాన్ ప్రాంతంలోని వెండి బంగారు వ్యాపారస్తులు పేవ్‌మెంటుమీదకు నిర్మించిన రాతిగద్దెల్ని కార్పొరేషన్ సిబ్బంది కూలద్రోయడంతో ఏర్పడిన సమస్య చాల సున్నితమైనదిగా తోస్తున్నది. తాము గద్దెలను అక్రమంగానే నిర్మించామని వర్తకులు ఒప్పుకుంటున్నారు. అయితే అక్రమ నిర్మాణాలను చట్టం ప్రకారం కూలగొట్టే అధికారం మునిసిపల్ అధికారులకు తప్పకుండా ఉంది. అక్రమ నిర్మాణాల్ని కూలగొట్టడంలో ఎవరయినా చిలిపి దౌర్జన్యాలకు దిగితే పోలీసులు చేయి చేసుకోడంకూడా విమర్శనీయం కాదు. అన్నీ సక్రమంగానే జరిగినప్పుడు తమనిర్మాణాలు అక్రమమైనవేనని వర్తకులు ఒప్పుకుంటున్నప్పుడు ఇక సమస్య తీవ్రరూపం ఎలాతాల్చింది?

పాతబస్తీలో చార్ కమాన్ ప్రాంతపు వర్తకులు కట్టె గద్దెలను నిర్మించుకొని చాలా కాలముగా వ్యాపారం చేసుకుంటున్నారు. ఆగద్దెలకు సంబంధించిన అద్దెలను గురించిన పరిష్కారం ఒకటి వారికీ కార్పొరేషన్‌కూ మధ్య సంప్రదింపులలో ఉన్నట్లు చెబుతున్నారు. అద్దెలబకాయాలు చెల్లించడం లేదు కాబట్టి ఆ కట్టెగద్దెల్ని కూలదోస్తామని కార్పొరేషన్ అధికారులు వారంరోజుల నోటీసునిచ్చారు. కాని ఇన్నాళ్లుగా సంప్రదింపులలో ఉన్న అంశం ఏదో పరిష్కారానికి రాకపోతుందా అన్న ఉద్దేశమో లేక కార్పొరేషన్‌నోటీసును ఖాతరు చేయదలచక పోవడమో ఏదో సంభవించి నోటీసులు చేరిన అనంతరమే వర్తకులు రాతిగద్దెల్ని నిర్మించారు. నోటీసులు చేరిన సమయంలోనే నిర్లక్ష్య దృక్పథాన్ని వర్తకులు ప్రదర్శించడం కార్పొరేషన్ అధికారుల చర్యను బలపరిచేదిగానే ఉంది. రాతిగద్దెలను నిర్మించడానికి పూనుకోకుండా వర్తకులుఅప్పుడే కార్పొరేషన్‌తోతమ వెనుకటిసంప్రదింపులను వేగవంతంగా పరిష్కార మార్గానికి తెచ్చుకుంటే అసలు సమస్య ఉత్పన్నమే కాకపోయేది. ఇంతవరకూ వర్తకులబాధ్యతయే. తరువాత రంగం రాజకీయాల పాలపడినట్లు వర్తకులారోపిస్తున్నారు. కార్పొరేషన్‌లోని ఒక వర్గానికిచెందినవారొకరు కార్పొరేషన్ సిబ్బందిపైన ఒత్తిడితెచ్చి రాజకీయంగా తమ పలుకుబడిని స్థిరపరచుకోడానికి యీ అవకాశాన్ని వినియోగించుకున్నట్లు వర్తకులు తమ అనుమానాన్ని వెల్లడిస్తున్నారు. ఇందులో ఎంతవరకు నిజమున్నదో తెలియదు. వర్తకులు మేయర్ శ్రీ రామ్మూర్తి నాయుడు గారిని కలిసి తమ సమస్య నివేదించుకుంటే స్థలాన్ని పరిశీలించిన పిమ్మట పిటిషనర్ల వాదం విన్న పిమ్మట చట్టబద్ధమైన చర్య తీసుకోవచ్చుననితెలిపారట. మేయర్ అభిప్రాయాన్ని ఖాతరు చేయకపోతారా అని వర్తకులు కిమ్మన లేదు; స్థల పరిశీలన జరిగి చట్టప్రకారం చర్య తీసుకోదగిన స్థితి ఏర్పడి ఉన్నందున కార్పొరేషన్ అధికారులు చర్యతీసుకోడమూ జరిగింది. ఇదిచివరకు అతిసున్నిత సమస్యగాతయారైంది. మేయర్ మాటను కార్పొరేషన్ అధికారులు ఖాతరుచేయలేదన్న రూపములో యీ సమస్యను వికృతముగా వ్యాఖ్యానించే వర్గాలూ తయారవుతున్నాయి. అన్నీ జరిగిపోయిన తరువాత మేయర్ చార్ కమాన్ ప్రాంతాన్ని సందర్శించే అవకాశంకలిగింది. గాయపడిన వారిని కొంతదూరం పరామర్శించారట. దానిపై గోటితో పోయే దానికి గొడ్డలి వరకూ దేకిన సమస్యను చూసి ఆశ్చర్యపడి కావచ్చు మేయర్ గాయపడిన వారిపట్ల సానుభూతి సూచకంగా ఒక్కదినం ఉపవాసవ్రతం జరిపారు. దీన్ని కూడా విచిత్రంగా వ్యాఖ్యానించేవారు తయారయ్యారు. గాయపడిన వారిలో సిబ్బంది, పోలీసువారు అందరూ ఉండవచ్చు. మేయర్ ఉపవాసదీక్ష కేవలం వర్తకులపట్ల సానుభూతి మాత్రమే అని వ్యాఖ్యానించడం ఏకపక్ష వాదమే అవుతుంది.

కార్పొరేషన్ అధికారులతో వర్తకుల ప్రతినిధులు చర్చలు జరుపుతున్న పరిస్థితుల్లోనే వాతావరణం అతివేగంగా మారిపోయినట్లు దినివెనుక ఏదో గుప్తశక్తి పనిచేసినట్లు వర్తకులు అనుమానించడం ఎందువల్ల సంభవించినదో పూర్తిగా పరిశీలించబడడం ముఖ్యం. ఈ సమస్యకు గల మౌఖిక విలువల్ని గమనిస్తే మాత్రం వర్తకుల కట్టడాలపై కార్పొరేషన్ చర్య తీసుకోడంతో ఎట్టి విప్రతిపత్తి కనిపించదు. పైగా కార్పొరేషన్ చర్యను విమర్శించడం చట్టబద్ధ ప్రవర్తనను విమర్శించడమే అవుతుంది.

చార్ కమాన్ వర్తకుల చబూతర్ల సమస్య అనాదిగా ఉన్నదే కాబట్టి మరొక్కరోజు సమయమిచ్చి, సంప్రదింపులను కొనసాగించి పరిష్కారానికి వద్దామనీ పరిష్కారం కుదరకపోతే చబూతర్లను తామే తొలిగిస్తామనీ కార్పొరేషన్ అధికార్లతో తాము చెప్పినట్లు వర్తకులంటున్నారు. ఇటువంటి సంప్రదింపుల పరిస్థితిలో సమస్య ఉన్నట్లయితే అధికారులు ఒక్కరోజు ఆగలేకపోయారా అను ప్రశ్న ఉదయిస్తుంది.

తాను కొత్తగా మేయర్ పదవికిరాగానే ఒకచిన్న సమస్య చివరకు క్లిష్ట వాతావరణములో పడడం శ్రీ రామ్మూర్తి నాయుడు గమనించి ఉంటారు. వర్తకులు చేసిన తప్పిదమూ ఉంది, ఒక్కరోజు ఆగి మేయర్ అభిప్రాయాన్ని అధికారులు మన్నించి, సంప్రదింపులు కొనసాగించడానికి విచక్షణ చూపితే బాగుండేదేమో అన్న అభిప్రాయమూ ఉంది. దానితోబాటు చట్టరీత్యాతీసుకోబడగల చర్యను నిరోధించరాదన్న భావమూ ఉంది. ఇందువలన యీ సమస్య ఇలా క్లిష్టసమస్యగా మారడానికి కారణమైన పరిస్థితులను వాటి బాగోగులను ఎవరికివారు ఆత్మపరీక్షచేసుకోడం ద్వారానే తేల్చగలమన్న దృష్టితో గాంధేయ మార్గంగా మేయర్ ఉపవాసవ్రతం పూనిఉంటారు.

ఇప్పటికైనా యీ సమస్య తేల్చబడవచ్చు. ఇదిఒక ప్రతిష్ఠాసమస్యగా తయారుచేయవద్దనీ, రాజకీయ బలాల ప్రదర్శన రంగంగా మార్చవద్దనీ యీ సమస్యతో సంబంధంఉన్న అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. తెలిసో, తెలియకో వర్తకులు తీసుకున్న తప్పు చర్యవలన కార్పొరేషన్ వ్యవహారాలలో అతి సున్నిత పరిస్థితి ఏర్పడడం మాత్రం విచారకరం. ఈ విపరీత పరిస్థితికి మూలం తామే కాబట్టి సమస్య సానుకూల పరిష్కారానికి వర్తకులు కూడా విజ్ఞత చూపుతారనీ, ప్రయోజనకరంకాని హడ్డాళ్లకు, డిమాండ్లకు పూనుకోరనీ ఆశిస్తున్నాం,

తిరిగి అణ్వస్త్ర ప్రయోగాలకు రష్యా నిర్ణయం

మాస్కో, ఆగస్టు 31

అత్యధిక ప్రభావం వల్ల అణ్వస్త్రాలను ప్రయోగించటానికి రష్యా తిరిగి నిర్ణయించుకున్నదని గతరాత్రి మాస్కో రేడియో ప్రకటించింది.

వరుసగా 20, 30, 50, వంద మిలియన్ టన్నుల టి. ఎన్. టి. ప్రభావముఉండగల అణ్వస్త్రాలను ప్రయోగించడానికి రష్యా ప్రభుత్వము ఏర్పాట్లు చేసుకున్నదట.

రష్యామీదగాని, ఇతర సోషలిస్టు దేశాలమీదగాని యుద్ధము ప్రకటించడానికి ప్రపంచములో ఏ స్థలం నుండి ప్రయత్నము జరిగినప్పటికీ ఆ స్థలముమీదికి అణ్వస్త్రాలు ప్రయోగించడానికి గగారిన్, టిటోవ్‌ను రోదసీ యాత్రకు తీసుకువెళ్ళిన రాకెట్ల నంటి రాకెట్లు ఉపయోగింపబడి వాటిద్వారా అణ్వస్త్రాలు పంపబడుతాయట.

ఈ అణ్వస్త్ర ప్రయోగాల సంపూర్ణ సాధారణ నిషేధానికయి ఒప్పందము కుదుర్చుకోడానికి రష్యా ఎప్పటికయినా సంసిద్ధమేనని కూడా యీ ప్రకటనలో రష్యా ప్రభుత్వము వెల్లడి చేసింది.

బెల్‌గ్రేడ్ సమావేశానికి అదౌలాను ఆహ్వానించరాదని నిర్ణయం

బెల్‌గ్రేడ్, ఆగస్టు 31

బెల్‌గ్రేడులో సెప్టెంబరు 1 న ప్రారంభము కానున్న తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశపు దౌత్యాలయం నుండి కాంగో ప్రధాని సిరిల్ అదౌలాకు ఆహ్వానము పంపరాదని నిర్ణయం తీసుకోబడింది. అక్కడి రాజకీయ భిన్నవర్గాలలో అదౌలా పూర్తిగా సమస్యలన్నీ పరిష్కరించుకొనే వరకూ యీ సమావేశానికి ఆహ్వానింపబడరాదన్న నిర్ణయము జరిగింది.

ఈ మాసములోనే సిరిల్ అదౌలా మంత్రివర్గము లియోపాల్డువిల్‌లో సమావేశమై బెల్‌గ్రేడ్ సమావేశానికి అదౌలా వాయకత్వాన ప్రతినిధి వర్గాన్ని పంపడానికి నిర్ణయించి ఉంది.

బ్రిటన్ ఆస్పత్రులలో పద్ధతులు

డాక్టరు వాసుదేవన్ ప్రశంస

లండన్, ఆగస్టు 31

బ్రిటిష్ ఆస్పత్రులలోని పద్ధతులు డాక్టరు కె. ఎన్. వాసుదేవన్‌కు చాలా నచ్చినవి. వాటిలో కొన్నింటిని భారతదేశములో ప్రయోజనకరముగా ప్రవేశపెట్టవచ్చునన్నారు. మద్రాసు మెడికల్ కాలేజీలో శస్త్రచికిత్సాధ్యాపకుడు డా॥ వాసుదేవన్ బ్రిటన్‌లో పదివారాలు పర్యటించి ప్రముఖబ్రిటిష్ సర్జన్లతో సంప్రతింపులు జరుపుతున్నారు. మద్రాసు జనరల్ ఆస్పత్రిలో సర్జన్ కూడా. డా॥ వాసుదేవన్ డెన్మార్క్, స్వీడన్, జర్మనీ, ఇటలీలలోని ఆస్పత్రులను కూడా చూచి అక్టోబరులో భారత దేశానికి తిరిగి వస్తారు.

కేంద్ర మంత్రికి పొగాకు సంఘ సన్మానం

(స్వ.వి)

గుంటూరు, ఆగస్టు 31

కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ ఇచ్చటికి వచ్చిన సందర్భంలో వారి గౌరవార్థం ఇండియన్ టుబాకో అసోసియేషనువారు భారత వాణిజ్యమండలి కార్యాలయంలో అల్పాహార విందు ఏర్పాటు గావించారు.

విందు అనంతరం అసోసియేషను అధ్యక్షులు శ్రీ వై.కె.ఎన్. ప్రకాశరావు కేంద్ర మంత్రికి రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారికి స్వాగత వచనాలు పలికారు.

విమ్మట శ్రీ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ మాట్లాడుచూ, మన దేశంలో ప్రజానీకానికంతకు ఆహారధాన్యాలను కష్టపడి పండించేరైతు నేటికి చాలా దుర్భర దారిద్ర్యంలో ఉంటున్నాడనీ, మన ఆర్థిక పరిస్థితి ఈవిధంగా తయారయినందులకు చాలా విచారించవలసి యున్నదనీ అన్నారు.

దారిద్ర్యంతో బాధపడే వ్యక్తి ఇంకనూ దరిద్రుడౌతున్నాడనీ, ధనవంతుడు ఇంకనూ ధనవంతుడవుతున్నాడనీ, ఈదుస్థితిపోతేతప్ప దేశం ఆర్థిక రీత్యా బాగుపడినట్లుగాదనీ అన్నారు.

పండించిన పంటకు గిట్టుబాటుయిన ధర రైతుకు లభ్యం కావటానికి అవకాశము లేకుండా పోతున్నదనీ, దానికి కారణం దమారీఅనే వ్యక్తి అధిక మొత్తాన్ని కొట్టుకొని పోతున్నాడనీ, ఇది భయంకర పరిణామముగా తయారయిందనీ అన్నారు కేంద్ర మంత్రి.

రైతులక్రమంగా వర్తకులుగామారే అవకాశాలు కన్పిస్తున్నవనీ, అలా కావాలని తాము వాంఛిస్తున్నామనీ అన్నారు.

రైతుల అభివృద్ధికై భారతదేశ రైతుల సహకార బ్యాంకు అనే పేరుతో ఒకటి రు. 2 1/2 కోట్ల పెట్టుబడితో గత సంవత్సరం ఢిల్లీలో నెలకొల్పబడిందనీ, ఈబ్యాంక్ బోర్డుఆఫ్ డైరెక్టర్ల అధ్యక్షులు శ్రీ పాటియాల మహారాజు అనీ, దీన్ని అంతర్జాతీయ రైతుల సహకార బ్యాంకుతో కలపాలని తాము అభిలషిస్తున్నామనీ అన్నారు. షేరు ఒకటికి వందరూపాయలనీ, వెయ్యి రూపాయలవరకు షేర్లు తీసుకొనవచ్చుననీ, ఇందులో అధిక సంఖ్యాకులుగా రైతులే ఉంటారనీ, రు. 5 లక్షల షేరుధనం లభించిన ప్రతి జిల్లాలో బ్యాంకు బ్రాంచీని నెలకొల్ప నిశ్చయించామనీ మంత్రి శ్రీ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ అన్నారు.

శ్రీ ఏకా అంజనేయులు, మంత్రిగారి ఆశయాన్ని నెరవేర్చే విషయములో గుంటూరు జిల్లా ముందంజ వేయగలదని అన్నారు.

అనంతరం ఇచ్చటనుంచి ప్రాంతీయ కంటోలు లేబరేటరీ స్థాపనకై మంత్రిగారు వెళ్ళారు.

మెయిల్ పత్రికపై సభాహక్కుల నోటీసు

మద్రాసు, ఆగస్టు 31

మద్రాసు నుండి వెలువడుతున్న ఆంగ్ల దినపత్రిక "ది మెయిల్" తన 1961 మార్చి 10 నాటి సంపాదకీయములో చేసిన విమర్శలు సభాహక్కులకు భంగకరముగా ఉన్నాయని మద్రాసు శాసన సభ ప్రివిలేజెస్ కమిటీ తేల్చింది.

సంపాదకుడు తాను సభాహక్కుల్ని ఉల్లంఘించాలని ఇచ్ఛించలేదని క్షమాపణ చెప్పుకున్నందున ఇకవేరే చర్య తీసుకోవలసిన అవసరము లేదని కూడా ప్రివిలేజెస్ కమిటీ సిఫారసు చేసింది.

నేడు కమిటీ నివేదిక సభలో సమర్పించబడింది.

సెప్టెంబరు 14 న విదేశాంగ మంత్రుల చర్చలు

వాషింగ్టన్‌లో బెర్లిన్, జర్మనీ సమస్యలపై

వాషింగ్టన్, ఆగస్టు 31

బెర్లిన్ సమస్యను జర్మనీ సమస్యను చర్చించే నిమిత్తం వాల్గు పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులూ సెప్టెంబరు 14న వాషింగ్టన్‌లో సమావేశమౌతారని గతరాత్రి అమెరికా అధ్యక్షుడుకెన్నడీ విలేఖరులగోష్ఠిలో ప్రకటించాడు.

ఇటీవల ప్యారిస్‌లో జరిగిన విదేశాంగ మంత్రుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగానే యీ సమావేశం జరుగనున్నదని ఒక ప్రకటన వెల్వడింది.

వెలుతురువేగంతో పనిచేసే కమ్ప్యూటర్

లండన్, ఆగస్టు 31

ప్రపంచ మంతటిలోనూ ఎక్కువ శక్తివంతమైన కమ్ప్యూటర్లు బ్రిటనులో ఇప్పుడు తయారవుతున్నవి. ఒక్కొక్కదాని ఖరీదు 20,00,000 పౌనులు. అట్లాస్ కమ్ప్యూటర్లని వాటిపేరు. మాంచెస్టర్ విశ్వవిద్యాలయం, ఫెర్రాంటీ లిమిటెడ్ కలిసి కొన్ని సంవత్సరాలు జరిపిన పరిశోధనల ఫలితంగా రూపొందినవి ఈ యంత్రాలు ఇటువంటి వాటిలో ఒకవానిని ప్రయోగంగా 1960 లో నెలకొల్పి పనిచేయిస్తున్నారు.

ఇప్పుడు మరొక కమ్ప్యూటర్‌ను మాంచెస్టర్ విశ్వవిద్యాలయంలో నెలకొల్పుతున్నారు. మరొక కమ్ప్యూటర్‌ను తయారుచేసి ఇవ్వవలసినదిగా బ్రిటన్ అణుశక్తి సంస్థ కోరినది. దానిని హార్వెల్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్‌లో నెలకొల్పుతారు.

శాస్త్ర వైజ్ఞానిక పరిశోధనలకూ, వాణిజ్యావసరాలకూ కూడా ఉపయోగపడు అట్లాస్.

వెలుతురు-శాంతికిరణాలు ఎంత వేగంగా ప్రసరిస్తాయో-అంతవేగంగా పనిచేస్తుంది ఈ రకం కమ్ప్యూటర్. అంతేకాదుయంత్రం ఎంతవేగంగా పనిచేయవలసినదీ ఈ కమ్ప్యూటర్ నిర్ణయించి తదనుగుణమైన సర్దుబాట్లు చేస్తూంటుంది.

తట్టుపల్లి సర్పంచ్ ఎన్నిక

చెల్లనేరదని కోర్టులో దావా

మహబూబ్ నగర్, ఆగస్టు 31

తట్టుపల్లి పంచాయత్ బోర్డు అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ ఎస్. చన్నకృష్ణారెడ్డి ఎన్నికచెల్లనేరదని పంచాయత్‌బోర్డు మాజీ అధ్యక్షులు శ్రీ హుసేన్ అలీ స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో దావావేశారు. శ్రీ చన్నకృష్ణారెడ్డి పైనను ఎన్నికను నిర్వహించిన డిప్యూటీ తహసీలుదారుపైనను యీ దావావేయబడింది.

.....

రష్యాభాషలో గ్రంథ సాహెబ్

పాటియాలా, ఆగస్టు 31

ఇచ్చట భారత రష్యాదేశాల సంస్కృతి సంఘానికి తెలియవచ్చిన వార్తల ప్రకారం రష్యాదేశ విదేశ భాషాసంస్థ శిక్కుల పవిత్ర గ్రంథమైన గ్రంథ్ సాహెబ్‌ను రష్యాభాషలోకి అనువదిస్తారు.

(నెఫెన్)

అల్జీరియా ప్రభుత్వ నూతన విధానం

కైరో, ఆగస్టు 31

ఫ్రాన్స్‌తో సంప్రదింపులకు అవకాశాల్ని నిరాకరించకుండానే అవసరమైతే ఫ్రాన్స్‌లో యుద్ధానికి కూడా తలపడగలమని అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్నతెలిపారు. అల్జీరియా విప్లవ విధానాన్ని ఏడాదిపాటు సాగించవలసిందిగా ఇటీవల ట్రిపోలీలో సమావేశమైన అల్జీరియా విప్లవ సంఘం కొత్తప్రభుత్వానికి అధికారమిచ్చినట్లు ఆ ప్రతినిధి వివరించారు. మాజీప్రధాని ఫర్హాత్ అబ్బాస్ విధానంకాంతి యుతపరిష్కార ధోరణిలో ఉండేది. ప్రస్తుత ప్రధాని బెన్‌యూసఫ్ బెన్‌ఖెడ్డా విధానం ససేమిరా లొంగరాదన్నదేనని తేల్పబడింది.

రోడ్డురవాణా సర్వీసు విస్తృతీకరణ

తృతీయ ప్రణాళికలో 40కోట్ల ఖర్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 31

తృతీయ ప్రణాళికా కాలంలో జాతీయం చేయబడిన రోడ్డు రవాణా సర్వీసుల విస్తృతీకరణ పథకానికి రోడ్డురవాణాకార్పొరేషన్లకు రైల్వేయిచ్చు విరాళాన్ని కలుపుకొని మొత్తం 40 కోట్లు ఖర్చుకాగలదని తెలిసింది.

3వ ప్రణాళికా కాలంలో రోడ్డు రవాణాభివృద్ధి ముఖ్యంగా ప్రయివేటు రంగములోనున్నా దేశంలోని జాతీయం చేయబడిన రోడ్డు రవాణా సర్వీసులను విస్తృత పరచుటకు 28 కోట్లు కేటాయించబడినవి. అదనముగా మరో 14 కోట్లు రోడ్డు రవాణా కార్పొరేషన్లకు యిచ్చేందుకై రైల్వే ప్రణాళికలో అవకాశం కల్పించబడింది. ఈ కేటాయింపు మొత్తము 7,500 వాహనాలను అదనంగా చేర్చుటకు వర్క్‌షాప్‌ల నిర్మాణానికి ఉద్దేశించబడింది.

జాతీయంచేయబడిన రోడ్డురవాణా వ్యవహారాలను చూచుటకు రోడ్డు రవాణాకార్పొరేషన్లను యేర్పాటు చేసినట్టియు, చేయనున్నట్టియు రాష్ట్రాలకు 28 కోట్లు ఉద్దేశించబడినవి. కార్పొరేషన్లను యేర్పాటుచేయుటకు సిద్ధంగాలేనట్టి రాష్ట్రాలకు యెట్టి కేటాయింపు జరుగలేదు. అట్టిరాష్ట్రాలు రోడ్డు రవాణాకగు ఖర్చులను స్వయంగా భరించాల్సి యుంటుంది. జమ్ము, కాశ్మీర్, రాజస్థాన్, మధ్యభారత్ రాష్ట్రాలు 3వ ప్రణాళిక ముసాయిదాలో కేటాయింపు చేయలేదు. కాని జాతీయం చేయబడ్డవాటిపై అగు ఖర్చులవి భరిస్తాయి. అస్సాం, పంజాబ్, యు.పి. మద్రాస్, కేరళ, రాజస్థాన్ రాష్ట్రాలు కార్పొరేషన్ల నెలకొల్పుటకు అంగీకరించలేదు.

క్షయవ్యాధికి కొత్తమందు

మాస్కో, ఆగస్టు 31

క్షయవ్యాధి చికిత్సకు "ఎంటోల్స్ యిడ్" అనే ఒక కొత్తమందు సోవియట్ దేశంలోతయారుచేయ బడింది. క్షయవ్యాధి చికిత్సకు ముఖ్యంగా వుపయోగించబడే ఫ్రీవాసైడ్, స్ట్రెప్టోమైసిన్‌లతోకలిపి యీ మందును వాడవచ్చును. ఇతర క్షయవ్యాధి మందులు పనిచేయని రోగులకు దీనితో చికిత్స చేయవచ్చును.

పంజాబ్‌లో భూ విభాగాల ఏకీకరణ

పాటియాలా, ఆగస్టు 31

పంజాబ్‌లోని 15,858 గ్రామాల్లో భూవిభాగాలను సంకలన చేయడం పూర్తియైంది. ఇలాచెయ్యడంలో మొత్తం 15,274,998 ఎకరాలు యీ పథకం క్రిందికి వచ్చాయి. ఇదిరాష్ట్రంలోని మొత్తం భూభాగంలో దాదాపు సగభాగం ఇలా భూవిభాగ సంకలనం జరిగినతరువాత వ్యవసాయాభివృద్ధి మరింత పెరిగింది.

(నెఫెన్)

గంగానదిమీద అతి నిడివిగల వంతెన

గర్ ముక్తేశ్వర్ వద్ద నిర్మాణంపూర్తి

లక్నో, ఆగస్టు 31

యు.పి.లోని గర్ ముక్తేశ్వర్ వద్ద గంగానదిపై అత్యధికమైన నిడివిగల వంతెన నిర్మాణం పూర్తయింది.

ఈ గర్ ముక్తేశ్వర్ వంతెన పొడువు 2308 అడుగులు. నిర్మాణానికి మూడేళ్ళుపట్టింది. ఈ నిర్మాణానికై 78 లక్షలు ఖర్చయింది.

ఈ వంతెననిర్మాణంతోఢిల్లీ లక్నో జాతీయ రహదారిపైగల ఆఖరుఅడ్డంకి తీరింది. ఈ వంతెనపై నిన్న రాకపోకలు ప్రారంభమైనాయి.

సమితిపై బ్రిటిష్ పత్రికల విమర్శ

న్యూయార్క్, ఆగస్టు 31

కటాంగాలో సమితి సేనలు తీసుకున్న చర్యల్ని బ్రిటిష్ పత్రికలు తీవ్రముగా విమర్శించడము ఇక్కడి అమెరికన్ వర్గాలకు ఆశ్చర్యాన్ని కల్పించింది.

ఇప్పుడు కటాంగా అధ్యక్షుడు షాంబేకు విలువలేదనీ అసలు ఆఫ్రికా స్వాతంత్ర్య ఉద్యమానికి అమెరికా మద్దతు ఏమీలేదనీ భావించబడుతున్నది. సమితి ఉన్నతకార్యదర్శిపై అమెరికా పత్రికల్లో విమర్శలేమీ రాలేదు.

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది: 31 ఆగస్టు 1961.

వాయిదావేయబడిన హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం 1961 సెప్టెంబర్ 6 బుధవారమునాడు సాయంత్రం 3-00 గంటలకు దారుల్షఫాలోని కార్పొరేషన్ హాలులో జరుగుతుంది.

1931 అగస్టు 1 ఎజెండా నెం. 34 లోని 2, 3 నుండి 38 అంశాలపైనను, 1961 అగస్టు 24 ఎజెండా నెం. 37 లోని 39 అంశం పైనను పరిశీలన జరుగును.

కార్యదర్శి,

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్, హైదరాబాదు, గౌలిగూడ చమన్ నివాసిని శ్రీ సిద్ధాంతి కృష్ణమూర్తిగారి భార్య, సిద్ధాంతి, సుశీలాదేవిగారు 1-8-1961 తేదీన (1) హైదరాబాదు, గౌలిగూడ నివాసి గణేష్‌ప్రసాద్‌గారి కుమారుడు రాగోలిదత్తాత్రేయ వయస్సు 30 సం॥ (2) సికిందరాబాదు నివాసిని శ్రీమతి సంజమ్మ కుమార్తె శ్రీమతి ఎస్. శకుంతలాబాయ్ వయస్సు 38 సం॥ పై ఇద్దరితో హైద్రాబాద్ గౌలిగూడలో ఇంటి నెంబర్లు 4-8-438 నుండి 4-8-444 వరకు గల ఏడు భాగముల ఇంటిని కొనుటకు నిశ్చయించుకొనైనది.

పై ఇండ్లు అమ్మకపు షెడ్యూలు ప్రకారము 6-9-1961 తేదీన రిజిస్టరీ పూర్తి చేయించుకోబడును. కావున ఎవరికయిన ఏవిధమైన హక్కులు, అభ్యంతరములు ఉండే యెడల అట్టివాటిని 5-9-1961 లోపున దిగువ వారికి అంద జేయగలరు.

ఎ. సత్యనారాయణరావు

అడ్వొకేట్ 28/4 ఆర్. టి. బర్కత్‌పురా, హైద్రాబాద్.

9-9-61 శనివారం విడుదల

అద్భుత సాహసకృత్యములుగల చిత్రము.

అమెరికన్ ఇంటర్ నేషనల్ పిక్చర్స్ సమర్పించు

గొలియాత్ & ది డ్రాగన్

(కలర్ స్కోప్‌లో)

తా॥ మార్క్ ఫారెస్టు, బ్రాడ్రిక్ కాఫర్డ్, ఎలినోరుఫ.

వేలాది నటులు.

టివోలి- సికింద్రాబాద్

—జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

NO need to pay more
Get from us
QUALITY COTTONS
SILKS
SAREES
&
NYLONS
in a vast and varied selection of the season
AT FAIR PRICES
KOH-I-NOOR
QUALITY CUM FAIR PRICE SHOP
(The famous centre for QUALITY GOODS)
Kothi Bus Stand. Hyderabad.

భారత వర్తకుత్వ బహుమతి
బాండ్ల డ్రా
బహుమతుల బదవ డ్రాను 4-9-1961 సోమవారం ఉదయం 10-00 గం. హైదరాబాద్‌లో దిగువ క్రమము ప్రకారం నిర్వహించబడును.

హాల్ పేరు.	కేటాయించబడిన వరుసలు.	
జూబ్లీ హాల్ (పబ్లిక్ గార్డెన్స్‌లోపల)	రు 100- విలువ: "జి"	రు. 5- విలువ "ఎఇ"

డ్రా తిలకించుటకు అందరు రావచ్చును.

పెట్టుబడికి తగిన లాభమొసంగునట్టి సదవకాశము
గొప్ప వేలం అమ్మకం
నగరములో ప్రముఖ వ్యాపార కేంద్రమైన సుల్తాన్‌బజార్‌లో హస్మత్‌గంజ్ సిమెంట్ రోడ్డు ప్రక్కన ఒకటి, రెండంతస్తులు 11 భాగములు గలిగినట్టి బంగ్లాను
7-9-1961 గురువారం ఉ॥ 11-00 గం. వేలం వేయబడును.
పై భవనమును 11 విడిభాగములుగా చేయబడి వీటిలో షాపులు, నివాస గృహములు, గోదాములకు తగియున్నట్టి వాడిన ఎక్కువపాటదారు పేర అమ్మబడును.
వివరములుగల కరపత్రములు పంచిపెట్ట బడుచున్నవి.
జె. మూసా అండ్ సన్స్, అక్షనీర్స్
దివాన్‌దేవిడి, హైదరాబాద్.
ఫోన్: 5111

నేడే మ్యాట్నీతో ప్రారంభం.
పురజనుల కోర్కెపై ఉత్తమ వినోదమునిచ్చు చిత్రము
అన్నపూర్ణా వారి
దొంగ రాముడు
(కొత్త ప్రింటు) (తెలుగు)
తా: నాగేశ్వరావు, సావిత్రి, జమున, జగ్గయ్య, రేలంగి, సూర్యకాంతం, ఆర్. నాగేశ్వరావు.
దర్శకత్వం: కె. వి. రెడ్డి (బి. ఎస్. సి. ఆనర్స్)
కమల్ టాకీస్- హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

4 వ సంయుక్త వారం
జంటనగరములలోని ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు.
యస్. డి. నారంగ్స్:
మోడర్న్ గర్ల్
తా॥ ప్రదీప్‌కుమార్, సయీదాఖాన్, నళినీఫోంకర్, జానీవాకర్.
సంగీతం: రవి,
బసంత్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్
3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.
—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.



నేడే మ్యాట్నీతో గొప్ప ప్రారంభం!
ప్రేక్షకుల కోరికపై తిరిగి వెండితెర నలంకరించుచున్నది
రాజశ్రీ ప్రొడక్షన్ వారి
శభాష్ రాముడు
(తెలుగు)
తా: ఎన్. టి. రామారావు, దేవిక, ఆర్. నాగేశ్వరావు, గుమ్మడి, రేలంగి, గిరిజ.
రాజేశ్వర్- సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శనివారం, సెప్టెంబరు 2

406.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్. 6-35 భక్తి రంజని: కృష్ణావతార తత్వం (విజయవాడనుండి కిలే) 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె॥ వా॥ 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా॥ 8-15 హిం- వా॥ 8-30 బృందగానం 8 45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 "వనితావాణి" (విజయవాడ నుండి కిలే), 1-30 లలిత సంగీత్ 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు వి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 బాలానందం చిన్నపిల్లల కార్యక్రమము 4-15 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడశ్రోతలకు7-00 తె-వా, 7-15 ప్రసంగము (హిందీ) 7-30 ప్రసంగము (విజయవాడ నుండి కిలే), 7-40 టాగూర్ పై ప్రసంగము (ఉర్దూ), 7-50 విరామ సంగీతం 7-55 శ్రోతల కత్తరాలకు జవాబులు (ఉర్దూ) 8-00ఆంగ్లంలోప్రసంగం8-15 పైతనియా బన్సీఖాయీ సంగీత రూపకం 8.30 రేడియోవార్తాచిత్రం 8.40 విరామసంగీతం 8-45 నేటిప్రసంగము 9-00 ఆం-వా, 9.15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము పండిత విష్ణునారాయణ భట్టుండే కృతులు (ఢిల్లీ నుండి కిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (612) కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

40.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 రామదాస్ కీర్తనలు; పి. వీరయ్య చౌదరి 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎవలె, 4-15 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30హైదరాబాద్ ఎ వలె, 7-40 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్8-00 హైదరాబాద్ ఎవలె 9-15 దొంగదారి నాటిక రచన:కె.చిరంజీవి 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని: తరంగాలు 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె- వా. 7-15 ఎ. రామస్వామి: వయొలిన్ 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం- వా, 8-15 హిం. వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలే), 1-00 "వనితావాణి స్త్రీలకు "గోకుల విహారం" సంగీతరూపకం రచన: సి. నారాయణరెడ్డి 1-30 భజన్ ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు పిల్లలకార్యక్రమము 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము,7-30కృష్ణావతారతత్వము ప్రసంగము 7-4 ఫిల్మ్‌సంగీతం 8-00 ఎ. రామస్వామి' వయొలిన్ 8-30 ఢిల్లీనుండి కిలే 8.40 లలిత సంగీతం: 9-00 ఆం- వా, 9-15 నాటిక (హైదరాబాద్ నుండి కిలే) 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము పండిత విష్ణు నారాయణ భట్టుండే కృతులు (ఢిల్లీ నుండి కిలే) 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

కలమలచెర్వులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికై అభ్యర్థన

నల్గొండ, ఆగస్టు 31

కలమలచెరువు గ్రామములో ఒక ప్రముఖ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా హుజూర్ నగర్ పంచాయత్ సమితి ప్రభుత్వానికి సిఫార్సు చేయడానికి తీర్మానించింది.

కలమలచెరువు గ్రామం హుజూర్ నగర్‌కు 12 మైళ్ళ దూరాన ఉంది 8 వేల జనాభా గల గ్రామము. ఇక్కడి ప్రజలు రు.6 వేలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికయి విరాళమివ్వ నిర్ణయించారు. 2 ఎకరాల భూమినిచ్చారు. మరో 4 వేల విలువ గల శ్రమ దానానికి సిద్ధముగా ఉన్నారు.

.....

రామన్నపేట చికిత్సాలయ సంఘము

రామన్నపేట, ఆగస్టు 31

స్థానిక పట్టణ కాంగ్రెసు కార్యాలయములో ఇటీవల సమావేశమైన పురప్రముఖులు కాంగ్రెస్ కార్యకర్తలు మరియు సాంఘిక సంక్షేమాభిమానులు చికిత్సల విషయములో జరుగుచున్న అవకతవకలను గురించి సమీక్షించారు. వీటిని పరిష్కరించి తక్షణము ప్రసూతి చికిత్సాలయమును నిర్మించి స్థానిక పరిసర ప్రాంత ప్రజలకు సహాయ పడవలెనని తీర్మానించిరి. ఇందుకై యీ క్రిందివారిని ప్రత్యేక కమిటీగా ఎన్నుకున్నారు.

కాలేరు జనార్దన్ (కన్వీనర్), లవణం సత్యనారాయణ (సబ్‌కన్వీనర్), సర్దియాదగిరి గారు, కొంపల్లి నర్సయ్య, ఆముద నారాయణ, పోతరాజు నర్సయ్య, గొదాసు సూరయ్య (కార్యవర్గ సభ్యులు).

.....

జనగామ మున్సిపాల్టీ ఎన్నికలు

జనగామ, ఆగస్టు 31

జనగామ మున్సిపాల్టీఎన్నికల నిమిత్తం పట్నంలోగల 17 నియోజకవర్గాలకూ 79 నామినేషన్లు దాఖలయ్యాయి. ఒక రిజర్వుడ్ నియోజకవర్గంలో మాత్రం ఒక అభ్యర్థి పోటీలేకుండాఎన్నికయ్యారు.

జనగామ మున్సిపల్ ఎన్నికలు సెప్టెంబరు 2న జరుగుతాయి.

...—

బరోడాలో కుటుంబ నియంత్రణ శిక్షణాకేంద్రం స్థాపన

రాజకోట, ఆగస్టు 31

కేంద్ర ప్రభుత్వం వైద్యులను మంత్రసానులను కుటుంబ నియంత్రణ కోసం వివిధ రాష్ట్రములనుండి శిక్షితులను చేయడానికి సంకల్పించింది. యీ పథకాని కంతర్భాగంగా రెండు యావద్భారత శిక్షణ కేంద్రాలఘ నెలకొల్పటానికి నిర్ణయం జరిగింది. ఒకటి బీహార్ రాష్ట్రంలోను, మరొకటి గుజరాత్ రాష్ట్రంలోను నెలకొల్ప బడుతవి. గుజరాత్ లోనిది బరోడాలో ఉంటుంది. రోజూ అయ్యే ఖర్చులు మొత్తం వీటికయ్యేఖర్చు అంతా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. (నెఫెన్)

అంధులకు దృష్టి దానం

మాస్కో, ఆగస్టు 31

ఓడెస్సాలోని నేత్రవ్యాధుల ప్రాయోగిక పరిశోధనా సంస్థ ఇటీవలే రజతోత్సవంజరుపుకుంది.దీనివ్యవస్థాపకుడుఆచార్యవ్లాడిమిర్ ఫిలతోవ్ పేరేదీనికి పెట్టబడింది. గడచిన 15 ఏళ్ళలో యీ సంస్థలోని డాక్టర్లు కళ్ళపై 86000 ఆపరేషన్లు చేశారు. కంటిగుడ్డు ఎదుటిభాగాన్ని అతిశేఆపరేషన్లు 4000 చేశారు. పూర్తిగా అంధులైనవారికి కంటిగుడ్డు ఎదుటి భాగాన్ని పూర్తిగాఅతికి దృష్టి దానం చేస్తున్నారు.

విశ్వ సందేశహరుని చిత్రపటావిష్కరణ

రవీంద్రుని ప్రతిభకు
డా॥ గోపాలరెడ్డి జోహార్లు

హైదరాబాద్, ఆగస్టు 31

"రవీంద్రుడు కేవలం విశ్వకవి మాత్రమే కాదు. సర్వతోముఖ ప్రజ్ఞాశీలి. ఆక్స్‌ఫర్డు యూనివర్సిటీ వారు ఆయనకు గౌరవపట్ట ప్రదానం చేస్తూ సర్వతోముఖ మేధావి అని ప్రశంసించారు. ఇది యథార్థం" అని కేంద్ర మంత్రి డా॥ వి. గోపాలరెడ్డి నిన్న సాయంత్రం కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయములో రవీంద్రుని చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ఉద్ఘాటించారు.

చిత్రపటాన్ని శ్రీ అబ్బూరిగోపాలకృష్ణ ప్రదానాశారు. భాషానిలయంపక్షాన చిత్రకారునికి దుశ్శాలువలతో సత్కారము జరుపబడింది. ఈ సభకు భాషానిలయాధ్యక్షులు శ్రీ కోదాటినారాయణరావు అధ్యక్షత వహించారు. నిలయ కార్యదర్శి శ్రీ పి. సాంబశివరావు స్వాగతం చెప్పినఅనంతరముశ్రీ జాలాంత్రవురజనికాంతరావు రవీంద్ర సంగీతం వినిపించారు.

డా॥ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ రవీంద్రుడు ఒక్క సౌందర్య భావనతోనే తన్మయుడైపోయి కూర్చోలేదనీ తన రచనలద్వారా ఆధ్యాత్మిక ప్రబోధం కూడా చేశారనీ రవీంద్ర తత్వం ఒకటి ఆయన ఉద్బుద్ధం చేశారనీ అన్నారు. ఆయన కవిగా జీవించినంత మాత్రాన సమాజానికి దూరమై పోలేదనీ సమకాలీన సమాజ సమస్యల్ని ఆయన పరిష్కరించడానికి ప్రయత్నించేనారనీ ఆనాటి వంగవిభజన వ్యతిరేకోద్యమంలో ఆయన పాల్గొని వ్రాసినగీతాలు వ్రాశారన్నారు. రవీంద్రుడు చిత్రకారుడు కూడా. నాటకకర్త మాత్రమే కాదు నటకుడు కూడా.సంగీతంలో ఆయనచేసిన కృషి వల్ల రవీంద్ర సంగీతమనే ఒక ప్రత్యేక ఫణితియే ఏర్పడిందని శ్రీ గోపాలరెడ్డి వివరించారు. రవీంద్రుడు 7. 8 సార్లు విశ్వయాత్రచేసి పాశ్చ్యసిద్ధాంతాలతోపాటు పాశ్చాత్య విజ్ఞానాన్ని మేళవించాల్సిన అవసరం గుర్తించారు ఆయన అలోకి కాత్మాను భూతితో కావ్య సంపత్తి నిచ్చారు. 1901లో ఆయన శాంతినికేతనం స్థాపించారు. సామాజికాభివృద్ధి కార్యక్రమాలుగా మనమీనాడు పరిగణిస్తున్న అనేక ప్రగతి కార్యక్రమాలు వనమహోత్సవ సిద్ధాంతము ఆధారంగా ఒక ఆర్థికోద్యమంగా శ్రీ నిలయం 1920లో ఏర్పరచారు. విశ్వభారతి విశ్వవిద్యాలయం జగమెరిగినదే. ఆయన స్థాపించిన సంస్థలు రవీంద్రుని మనఃపరిపక్వతకు నిదర్శనాలని డా॥ గోపాలరెడ్డి అన్నారు.

శ్రీ కోదాటి నారాయణరావు తమ అధ్యక్షోపన్యాసంలో రవీంద్రుని బహుముఖ వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు. ఆయన్ని ఒక సంస్థగాను, ఉద్యమంగాను భావించుకోవడం కన్న ఒక సందేశ హరుడుగా నిర్వచించుకోడం మంచిదన్నారు. రాజారామమోహన రాయ్‌తో ప్రారంభమయిన సందేశాన్ని భారతీయ సంస్కృతి ప్రతిపాదకంగా మహాత్ముడు, రవీంద్రుడు విశ్వవ్యాప్తం చేశారన్నారు. ప్రస్తుతం శ్రీ నెహ్రూ ఆ సందేశాన్నే నిర్వహిస్తున్నారు. ఆయన పిమ్మట కూడా యీ సందేశాన్ని సువ్యాప్తంగా ఉంచగల వ్యక్తిత్వాన్ని మనం తయారు చేసుకోవాలని ఆయన హెచ్చరించారు.

శ్రీ గోపాలకృష్ణ తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. ధన్యవాదాల్తో సమావేశం ముగిసింది. (మా, వి,)

మంగ్లాడాం నిర్మాణం: భారతప్రభుత్వ ఆక్షేపణలు

లోకసభలో సాదతలీఖాన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31

ఆక్రమ కాశ్మీర్ భూభాగంగా పాకిస్తాన్ ప్రభుత్వం మంగ్లా డాం నిర్మాణానికి పూనుకున్నందుకుభారత ప్రభుత్వం 3 సార్లు ఆక్షేపణలు పంపినట్లు నేడు లోకసభలో విదేశవ్యవహారాలశాఖ పార్లమెంటరీ కార్యదర్శి సాదతలీఖాన్ తెలియజేశారు.

మంగ్లా డాం నిర్మాణానికై విదేశాలనుండి కూడా టెండర్లను పాకిస్తాన్ కోరిందని పాకిస్తాన్ పత్రికల్లో వార్తలు వెల్వడ్డాయి. ఈ విషయమై అక్టోబరులో తుదినిర్ణయం గైకొనబడుతుందని కూడా పాక్ పత్రికలు ప్రకటించాయి.

మంగ్లా డాం నిర్మాణంవల్ల నష్టపోయే వారికి నష్టపరిహారం ఇప్పించే విషయమైనా ప్రభుత్వం చేపట్టిందా అన్న మరోప్రశ్నకు సాదతలీఖాన్ జవాబిస్తూ ప్రస్తుతం యీ విషయంలో చేయగల దేమీలేదని మంగ్లా డాం నిర్మింపబడుతున్న ప్రాంతం భారత దేశానికి చెందినది కాబటి పాకిస్తాన్ చర్యఅక్రమమనీ ఆ ప్రాంతాన్ని శాంతియుత ప్రయత్నాలద్వారాతిరిగి సాధించుకోడానికి భారత ప్రభుత్వం కృతనిశ్చయమై ఉందనీ కూడా తెలిపారు.



మెర్కల్వ సూర్యనారాయ

ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, ఆగస్టు 31
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	59-00 60-00
గుజ్జులు ,,	59-00 62-00
నెం 19 నెంబర్లు	65-00 65-00
దొడ్డు బియ్యం	56-00 58-00
గర్కలు	53-00 54-00
నానకరాంలు	60-50 61-75
బంగారుతీగెలు	66-00 66-50
గొట్టెబియ్యం	52-00 53-00
24 నెంబర్లు	65-00 66-00
ఎస్. కె. కె. బియ్యం	64-00 65-50
కొత్తసాంబర్లు	68-00 65-00
పాతసాంబర్లు	72-00 73-00
కుసుమబియ్యం	60-00 60-50
పచ్చజొన్నలు	85-00 86-00
చట్టిజొన్నలు	82-50 84-00
తెల్లజొన్నలు	83-50 88-00
పసుపు	115-00 118-00
కందులు పెద్దవి	43-00 45-00
కందులు చిన్నవి	88.00 86-00
మినుములు	45-00 40-00
సెనగలు	43-00 47-00
పెసలు	86-50 87-00
పులవలు	35-00 36-00
బెల్లం	27-00 43-00
మిరపకాయలు	96-00 140-00
చింతపండు	80-00 100-00
పుల్లిగడ్డ	80-00 87-00
యెల్లిగడ్డ	77-00 89-00
తెల్ల నువ్వులు	104-00 110-00
ఆముదాలు	66-00 67-50
దనియాలు	50-00 60-00
కుసుమలు	44-00 45-00
యిలాతిపల్కు పెద్దది	115-00 118-00
యిలాతికాయ సం॥18	83-00 86-50
జిన్సి గోధుమలు	54-00 57-00
శర్బతి గోధుమలు	46-00 50-00
పత్తిగింజలు	84-00 87-00
కందిపప్పు పెద్దది	58-00 60-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	53-00 54-00
మినుపపప్పు	72-00 72-50
పెసరపప్పు	56-00 59-00
పల్కునూనె 10 కిలో	21-00 21-25
కల్నిపిండి	24-00 24-12
అనుములు	40-00 42-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువాగ్రాయించినాము. గిట్టినసరకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

అఖిల భారత మద్యనిషేధ కార్యకర్తల సమావేశానికై ఢిల్లీకి శ్రీ సాధుసుబ్రహ్మణ్యం నాయకత్వాన 125మంది రాష్ట్ర కార్యకర్తల ప్రతినిధివర్గం 31న బయలుదేరివెళ్ళింది.

---

20 వ వారము
జంట నగరములలో విజయవంతముగా నడచుచున్న ఉత్తమ చిత్రం.
ప్రసాద్ ప్రొడక్షన్స్:
ససురాల్

నిర్మాత ప్రసాద్ దర్శకత్వం టి. ప్రకాశ్ రావు
సంగీతం:- శంకర్ జైకిషన్
రాయల్- హైదరాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
మరియు 15 వ వారం!
లక్ష్మి- నాందేడ్.
12 వ వారం:
సైదియా -బారంగాబాదు.
6 వ వారం:
న్యూ మదన్- గుల్బర్గా
3 వ వారం:
రాజరాజేశ్వరి-వరంగల్.
—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

రవీంద్ర యువజన గ్రంథాలయం

వేములవాడ, ఆగస్టు 31

రవీంద్ర యువజన గ్రంథాలయం (వేములవాడ) నూతన కార్యవర్గం 25 వ తేదీన ఎన్నుకోబడింది. శ్రీ జి. చంద్రమౌళి అధ్యక్షతన సభ జరిగినది. అధ్యక్షులుగా బి. నరహరి జి.మారుతి, కార్యదర్శులుగా బి. సుధాకర్. ఎ. కిష్టయ్య, కోశాధికారిగా, పి. ఎస్. కృష్ణమూర్తి ఎన్నుకోబడిరి. ముఖ్య సలహాదారులుగా ముంతజిం దేవాలయము ఎన్.ఇ.ఓ. జి. శంకరశాస్త్రి ప్రతాప్ మృత్యుంజయం, (స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు) ఎన్నుకోబడిరి.

...—

శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి

కర్నూలు, ఆగస్టు 31

కర్నూలు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి (ఎం.ఎల్.సి) ప్రభుత్వము తరపున ముస్సూరిలో జిల్లా ఓరియంటల్ పరిపాలన వ్యవహారాలను తెలుసుకొనుటకు ఈ నెల 30న బయలుదేరి వెళ్ళారు.

గడువు
డిపాజిటు
పొదుపు
పథకం
పథకాలు ఏ పోస్టు ఆఫీసులో నైనా లభిస్తాయి

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదా?
అయితే సకాలములో ప్రీమియం నోటీసులో సూచించిన కార్యాలయములో మాత్రమే చెల్లించండి.
డబ్బుతో కూడ ప్రీమియం నోటీసు జతపరచండి. ఆనోటీసు మీ వద్ద లేకపోతే క్రింది వివరాలు తెలుపుతూ సరైన కార్యాలయములో ప్రీమియం చెల్లించండి :
- మీ పట్టా నెంబరు
- గడువు తేదీ
- చెల్లించు విదము (మాసవారీ, త్రైమాసికము, అర్ధ సం. రం., సాలీనా)
- యూనిటు పేరు (ఇంకను పాత యూనిటే మీ పట్టా వ్యవహారాలు చూచుచున్నదో)

ప్రీమియం వసూలు చేయుటకు కార్పొరేషను చే అనుమతించబడిన బ్యాంకు ద్వారా చెల్లించినచైన పై సూచించిన వివరాలన్నీ బ్యాంకునకు తెలుపవలయును. అందువల్ల ఆ బ్యాంకు సరైన కార్యాలయమునకు సమాచారమును పంపుట సులభమగును.
ప్రీమియం నోటీసు మీకు అందక పోతే దానికొరకు మీరు ఆగవద్దు.
సకాలములో ప్రీమియం చెల్లించండి
జీవిత భీమా -
మీరు భీమా చేసిన నాడే మీకు రక్షణ
ASP/LIC/AS-14D TEL

5 వ సంయుక్త వారము!
మరొకపాట చేర్చబడినది.
"దునియా ఫక్కీ ఫోర్ ట్వంటీ, మార్ మార్ కే చప్పల్ మేరి కర్‌ది, చప్లమ్ చాంతి"
మిత్రా ప్రొడక్షన్స్:
బసంత్

తా: నూతన్. పద్మిని కపూర్, మినోముంతాజ్, ప్రాణ్.
అశోక్- హైదరాబాద్.
ఆటలు: 3-00, 6-15 9-30.
—మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.

నేడే చూడండి:
విప్లవ వీరుడు
తా; అంజలీదేవి, జెమినీగణేశన్, వీరప్ప.
నూర్ మహల్
అంబర్ పేట.
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

నేడే చూడండి!
శాంతికళా వారి
శాంత
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, అంజలీదేవి, చలం, కృష్ణకుమారి, రేలంగి.
జగత్ టాకీస్
సైదాబాద్
ఆటలు: 2-30, 6-0, 9-30.

8 వ సంయుక్త వారం!
ఎ. వి. ఎమ్స్: ఛాయ హిందీ
తా: ఆషాఫారెఖ్, సునిల్‌దత్, నిరూపారాయ్, నజీర్ హుస్సేన్, మోహన్‌ఛోటి, లలితాపావర్.
ప్రభాత్ & ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్ (ఏర్ కండిషన్డు)
నేడు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.
(Bahar)

నేడే 3-15 నుండి గొప్ప ప్రారంభం

"సిల్వర్ జూబ్లీ స్టార్స్" మీకు ఉత్తమ సందేశము నిచ్చెదరు.

దీప్ అండ్ సన్‌దీప్ ప్రొడక్షన్స్:

బట్వారా

తారాగణం :-

* ప్రదీప్‌కుమార్,
* నిరూపరాయ్,
* రెహమాన్,
* శశికళ,
* జవహర్ కౌల్,
* జీవన్,
* లీలాచిట్నీస్,
* జగ్‌దీప్ సేథి,
* వాస్తి,
* వి. గోపాల్ (నూతన నటుడు)

నిర్మాత: దీప్ ఖోస్లా.

దర్శకత్వం: కరుణేశ్ ఠాకుర్.

సంగీతం: ఎస్. మదన్.



లిబర్టీ-హైదరాబాదు. ప్రకాశ్-మంగల్‌హాట్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15 మరియు 9-30 గం॥

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేడే బ్రహ్మాండమైన గొప్ప విడుదల!

ప్రతి క్షణము కడుపుబ్బ నవ్వించు హాస్యరస చిత్రము కిషోర్‌కుమార్ హాస్యమును చూచి ఆనందించండి!

సైగల్ బ్రదర్స్ సమర్పించు:

కరోడ్‌పతి

5 రీళ్లలో పంచరంగులలో నూరు అమెరికన్ బాతింగ్ బ్యూటీలుగల వాటర్ బ్యాలెట్.

దర్శకత్వం: మోహన్ సైగల్. సంగీతం: శంకర్ జైకిషన్.

తా: కిషోర్‌కుమార్, శశికళ, కుమ్ కుమ్, కె. ఎన్. సింగ్, రాధాకిషన్, అనూప్‌కుమార్, అశోక్‌కుమార్.

దిల్‌షాద్ హైదరాబాద్ శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30.

మినర్వా సికింద్రాబాద్ శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

—డిస్ట్రిబ్యూటర్స్: రషీద్ మెహత & కంపెని.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at the Golkonda Printing Press Hyderabad A. P.

ప్రభుత్వంచే స్టేషనరీ కొనుగోలు

విధానం పరిశీలించడానికి కమిటీ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 31

కలకత్తాలోని భారత ప్రభుత్వ స్టేషనరీ కార్యాలయం కొనుగోళ్ళ విధానాన్ని పరిశీలించేనిమిత్తం భారత ప్రభుత్వం ఒక కమిటిని నియమించింది. క్రిందటి జులై మాసాంతంలో ఇక్కడ జరిగిన కేంద్ర కొనుగోళ్ళ సలహా మండలి 9వ సమావేశములో చేసిన ఒక సిఫార్సును అనుసరించి ఈ చర్య తీసుకోబడింది.

కలకత్తాలోని భారత ప్రభుత్వ స్టేషనరీ కార్యాలయం కొనుగోళ్ళ విధానాన్ని మెరుగుపరిచే మార్గాలను ముఖ్యంగా వివిధదశలలో జాప్యాన్ని తొలగించే మార్గాలను ఈ కమిటీ సూచిస్తుంది. ప్రస్తుత విధానములో ఏవైనా లోపాలు ఉన్నట్లయితే వాటిని కమిటీ సూచిస్తుంది. అవసరమైతే వాణిజ్య పరిశ్రమల ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకుంటుంది.

ఈకమిటికి కేంద్ర పర్యాటక, గృహ నిర్మాణ, సరఫరా మంత్రిత్వ శాఖకు చెందిన ప్రింటింగు, స్టేషనరీ చీఫ్ కంట్రోలరు శ్రీ కె.డి.ఎస్. విషరోడి అధ్యక్షులు.

1961 డిసెంబరు 31 వ తేదీలోగా కేంద్ర పర్యాటక, గృహ నిర్మాణ, సరఫరా మంత్రిత్వశాఖకు నివేదికను సమర్పించవలసిందిగా కమిటి కోరడం జరిగింది.

హైద్రాబాద్ రేసెస్

(సికింద్రాబాద్)

3-9-61 ఆదివారం

గవర్నరు కప్పు రోజు

6 పందెములు

మొదటి పందెం సా॥ 3-0 గం.

ప్రవేశ రుసుము:

మొదటి ఎన్‌క్లోజర్ పురుషులకు రు: 7/-

మొదటి ఎన్‌క్లోజర్ స్త్రీలకు, మిలిటరీ రు: 5/-

రెండవ ఎన్‌క్లోజర్ అందరికి రు. 2/ 50

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువపనుల నిర్వహించుటకు రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. మొదటి 3 అంశములకు టెండర్లు 14-9-1961 తేది 14-0 గం॥ అందునట్లును, 4 అంశమునకు 21-9-1961 తేది 14-0 గం॥ యీ కార్యాలయమునకు అందునట్లు పంపవలెను. టెండర్లు ఆదేరోజు సాయంత్రము 15-30 గం॥ తెరువబడును.

క్రమ సంఖ్య	పనిపేరు ప్రదేశము	అంచనా విలువ	టెండరు వేయవలసిన డిపాజిట్
1)	ఖమ్మంలో బస్ స్టేషన్ నిర్మాణం	రు. 15,000/-	రు. 300/-
2)	మంథనిలో బస్ స్టేషన్ నిర్మాణం	రు. 9,200/-	రు. 184/-
3)	జగిత్యాలలో బస్ స్టేషన్ నిర్మాణం	రు. 15,600/-	రు. 312/-
4)	మంచిలీ పట్నంలో బస్ స్టేషన్ నిర్మాణం	రు. 54,700/-	రు. 1094/-

రిజిష్టరుకాని కాంట్రాక్టర్లుకూడా టెండరు పంపవచ్చును. అయితే అట్టివారు పని అప్పగించేలోపు సాల్‌వెన్సీ ఇన్‌కంటాక్స్, సేల్స్‌టాక్స్ సర్టిఫికెట్లు పంపి రిజిష్టరు చేయించుకొని ఉండవలెను. డిపాజిట్ పైకము చెక్కులలో అంగీకరించబడదు.

టెండర్ స్పెసిఫికేషన్, ప్లానులు, ప్రతి దానికి రు. 5/- చెల్లించి (డబ్బు వాపసు ఇవ్వబడదు) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (సివిల్) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్ నుండి పని రోజులలో ఆఫీసు వేళలలో పొందవచ్చును.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువ పనుల నిర్వహించుటకు ఈ కార్పొరేషన్‌లో రిజిష్టరయిన కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు 21-9-1961 మధ్యాహ్నము 14 గంటల వరకు దిగువ కార్యాలయమునకు అందునట్లు కోరబడుచున్నవి. టెండర్లు ఆదేరోజు సాయంత్రము 15-30 గంటలకు తెరువబడును.

రిజిష్టర్ కాని కంట్రాక్టర్లుకూడా టెండరు పంపవచ్చును. అయితే అట్టి వారు పని అప్పగించు లోపున సాల్వెన్సీ, ఇన్‌కంటాక్స్ మరియు అనుభవపు సర్టిఫికెట్లు పంపి రిజిష్టరు చేయించుకోవలెను.

క్రమ సంఖ్య	పనిపేరు స్థలము	పనియొక్క అంచనా విలువ	నగదులో డిపాజిట్ చేయవలసిన పైకం
1.	అసిఫాబాద్ డిపోలో స్టాఫ్‌కు రెండు గదుల టెన్ మెంట్స్ 10 మరియు ఒక విడిగది నిర్మాణం.	రు. 43,776	రు. 876

టెండరు స్పెసిఫికేషనులు, ప్లానులను రు. 5/-చెల్లించి (వాపసు ఇవ్వబడవు) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (సివిల్) ముషీరాబాద్, హైద్రాబాదు నుండి ఆఫీసు రోజులలో పనివేళలలో పొందవచ్చును.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



తారాగణం :- * కాంతారావు, * రాజనాల, * బాలకృష్ణ, * ముక్కామల, * సత్యనారాయణ, * కృష్ణకుమారి, * మీనాకుమారి, * ఆదోనిలక్ష్మి, * అన్నపూర్ణ.

దీపక్ మహల్ - హైద్రాబాదు
3 ఆటలు: 3-00, 6-15 మరియు 9-30 గం॥

చిత్రా - సికింద్రాబాదు
శుక్ర, శని, ఆదివారములలో 3 ఆటలు: 3-00, 6-15 మరియు 9-30 గం॥

మార్కండేయ - వరంగల్
శుక్ర, శని, ఆదివారములలో 4 ఆటలు: ఉ॥ 11-0, 2-30, 6-0 మరియు 9-30.

గమనిక :- హైద్రాబాద్ దీపక్ మహల్‌లో ప్రతిరోజు 3 ఆటలు మరియు వరంగల్ మార్కండేయలో శుక్ర, శని, ఆదివారములలో 4 ఆటలు.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.